DATE: 11-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

శనివారం 11 జూన్, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 61
పేజీలు - 08
వెల: రూ 5/-



ఈసారి మట్టి వినాయకుడే
ఈసారి 50 అడుగుల మట్టిగణపతి 2లో



ఇన్సురెన్సు తప్పనిసరి
వాహనదారులపై భారీగా ఇన్సూరెన్స్ భారం 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# భారత్ రాష్ట్రీయ సమితి

## జాతీయ పార్టీ పేరు ఖరారు చేసిన కేసీఆర్



- ఢిల్లీలో పార్టీ పేరు ప్రకటన?
- బీజేపీని ఎదుర్కొందాం
- మనమే కొత్త జాతీయ పార్టీ పెడదాం
- కాంగ్రెస్ పని అయిపోయింది
- రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుదాం
- రాష్ట్ర మంత్రులు, ఎంపీలతో కేసీఆర్ భేటీ
- ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ కీలక సమావేశం
- రాష్ట్రపతి ఎన్నికపై మంత్రులు, ఎంపీలతో చర్చ

**హైదరాబాద్, జూన్10:** జాతీయ రాజకీయాల్లో టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, విప్‌లు, ఫ్లోర్ లీడర్లతో కేసీఆర్ శుక్రవారం రాత్రి కీలక సమావేశం నిర్వహించారు. ప్రగతి భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా పరిణామాలు, రాజకీయ, పాలనాపరమైన అంశాలపై చర్చించారు. రాష్ట్రపతి ఎన్నికపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాలపైనే కేసీఆర్ నేతలతో చర్చించినట్లు తెలుస్తోంది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ దేశంలో బీజేపీని ఎదుర్కొనే పరిస్థితిలో లేదని, కాంగ్రెస్ పని అయిపోయిందని కేసీఆర్ అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా మనమే కొత్త పార్టీని తీసుకువద్దామని కేసీఆర్ నేతలకు చెప్పినట్లు సమాచారం. ఇప్పటి వరకు కాంగ్రెస్, బీజేపీలే కేంద్రంలో చక్రం తిప్పాయి. - మిగతా 2లో



# జాప్యమెందుకు?

- గ్యాంగ్ రేప్ ఘటనపై నివేదిక ఏది?
- రెండు రోజులైనా నివేదిక ఇవ్వలేదు
- రాజ్‌భవన్‌ను గౌరవించకుంటే ఎలా?
- తెలంగాణ ప్రజల పక్షాన తాను పనిచేస్తా
- తెలంగాణ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, జూన్10:** తెలంగాణలో ఈ మధ్య జరుగుతున్న ఘటనలు చూస్తూనే ఉన్నామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గ్యాంగ్ రేప్ ఘటనపై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించినా ఇంతవరకు పట్టించుకోలేదని గవర్నర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనను ఆపే శక్తి ఎవరికీ లేదని తెలంగాణ గవర్నర్ తేల్చి చెప్పారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో మహిళా దర్బార్ ను తమిళిసై నిర్వహించారు. మహిళలు తమ సమస్యలను చెప్పుకొనేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని రాజ్ భవన్ వర్గాలు ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ , కేసీఆర్ ప్రభుత్వానికి మధ్య పొసగడం లేదు. గవర్నర్ పై మంత్రుల, టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ మహిళా దర్బార్ నిర్వహించడం చర్చనీయాంశమైంది. ఈ దర్బార్‌కు దాదాపు 300 మంది మహిళలు తమ సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చారు. సుమారు - మిగతా 2లో

### నీట్-పీజీ 2021 ఖాళీసీట్ల భర్తీకి మరో కౌన్సిలింగ్ లేదు

దాఖలైన పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జూన్10:** నీట్-పీజీ 2021 ఆలిండియా కోటాలో ఖాళీ సీట్లను భర్తీ కి ప్రత్యేక స్ట్రే రౌండ్ కౌన్సెలింగ్ ను కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఇప్పటికే 8-9 రౌండ్లు జరిగాయని, మరోసారి కౌన్సెలింగ్‌ను నిర్వహించరాదని తీసుకున్న నిర్ణయం నిరంకుశంగా తీసుకున్నది కాదని, - మిగతా 2లో

### బస్‌పాస్‌లపై ఆర్టీసీ భారం

రూట్ బస్‌పాస్‌ల ఛార్జీలు భారీగా పెంచిన ఆర్టీసీ 2



### 3 నెలలపాటు సెల్ ఫోను పక్కనపెట్టి పూర్తి ఏకాగ్రతతో

# పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

- నైపుణ్యాభివృద్ధి పై యువత ప్రత్యేక దృష్టి సారించాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు
- స్కిల్, అప్ స్కిల్, రి స్కిల్ సూత్రాన్ని విద్యార్థులు పాటించాలి
- ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో గల అవకాశాలను యువత వినియోగించుకోవాలి
- నీళ్లు, నిధులు, నియామకాలు ఉద్యమ ట్యాగ్లైన్ అమలు చేస్తున్నాం

**మెటపల్లి జూన్ 10 (ప్రజా మంటలు)** జీవితంలో మన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాలని, ముఖ్యంగా నైపుణ్యాభివృద్ధి పై యువత ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఐటి పరిశ్రమలు మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలో యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు ఉచిత శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు బోనాల శాఖ మంత్రి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో విద్యార్థులతో మంత్రి సమావేశమయ్యారు. స్టడీ మెటీరియల్ అందచేశారు.

మెట్ పల్లి మండలంలోని గ్రామాల్లో యువతకు ,రైతులకు ఉపయోగపడే విధంగా దాత్రి బయో సంస్థ రూ.160 కోట్ల పెట్టుబడితో 250 మందికి ఉపాధి, భువి బయో సంస్థ రూ.1060 కోట్ల పెట్టుబడితో 2000 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని మంత్రి అన్నారు. వివి5 అనే ఐటి సంస్థ కోరుట్ల ప్రాంతంలో 200 మందికి ఉపాధి కల్పిస్తూ కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. పరిశ్రమల స్థాపనకు దేశాలు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయని, పంజాబ్ చత్తీస్గడ్ వంటి రాష్ట్రాల్లో తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చినప్పటికీ సీఎం కేసీఆర్ నాయకత్వం - మిగతా 5లో

### బీజేపీ మాజీ నేతల వ్యాఖ్యలపై

## దేశవ్యాప్తంగా కలకలం

- ఢిల్లీ జామా మసీద్ వద్ద ఉద్రిక్తత
- చార్మినార్ వద్ద ముస్లింల ఆందోళన



**న్యూఢిల్లీ, జూన్10:** మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ యూపీ, ఢిల్లీలో ఘర్షణలు చెలరేగాయి. శుక్రవారం ప్రార్ధనల తర్వాత భారతదేశంలోని అతిపెద్ద మసీదులలో ఒకటైన జామా మసీదు వెలుపల ఢిల్లీలో నిరసనలు చెలరేగాయి. నూపుర్ శర్మ, నవీన్ జిందాల్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ప్రదర్శనలతో ఢిల్లీ జామా మసీద్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం ప్రార్ధనలు ముగిసిన వెంటనే పలువురు మసీదు వెలుపలకు వచ్చి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి - మిగతా 2లో

### ఉమ్మడి రాష్ట్రపతి అభ్యర్ధి ఎంపికపై సోనియా కసరత్తు

పలువురు విపక్ష నేతలతో సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూన్10(): త్వరలో జరగనున్న రాష్ట్రపతి ఎన్నికలలో ప్రతిపక్షాల తరపున ఉమ్మడి అభ్యర్ధిని బరిలో - మిగతా 2లో

## ప్రజానాడి




### కేసీఆర్ పతనం

# ప్రారంభమైంది

- రాష్ట్రంలో భయానక వాతావరణం
- అరెస్టులు, జైళ్లకు భయపడం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్,జూన్1 : సీఎం కేసీఆర్ పతనం ప్రారంభమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆర్టీసీ ఛార్జీల పెంపుపై జేబీఎస్‌లో ప్రయాణికులతో ముఖాముఖి నిర్వహించేందుకు బండి సంజయ్ బంజారాహిల్స్ నుంచి జేబీఎస్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎందుకు హౌస్ అరెస్ట్ చేస్తున్నారో అర్థం కాలేదన్నారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని... అరెస్టులు, జైళ్లకు భయపడమని స్పష్టం చేశారు. ఆర్టీసీ చార్జీలు పెంచితే ప్రశ్నించకూడదా? అని నిలదీశారు. అర్ధరాత్రి జిట్టాను అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నానన్నారు. ఉద్యమకారులను - మిగతా 2లో

# టెట్‌ను వాయిదా వేయండి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్



**హైదరాబాద్, జూన్10(:** తెలంగాణలో ఈనెల 12న నిర్వహించనున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అదే రోజు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఆర్ఆర్‌బీ) పరీక్ష కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఒకేరోజు రెండు పోటీ పరీక్షలు ఉంటే అభ్యర్థులు ఒక పరీక్షను కోల్పోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి - మిగతా 2లో

# భారత్ రాష్ట్రీయ సమితి

మొదటిపేజీ తరువాయి..

అయితే, ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయం అవసరమని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ రెండు పార్టీలు దేశ ప్రజల ప్రయోజనాలకు పెద్ద పీట వేయలేకపోయాయని, కేంద్రంలో మరో బలమైన పార్టీ కావాలని అన్నారు. అందుకే జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీని ప్రారంభించాలని కేసీఆర్ నిర్ణయించారు. అంతేగాక, ఈ పార్టీకి భారత్ రాష్ట్రీయ సమితి/భారత్ రాష్ట్ర సమితిగా పేరును కూడా ఖరారు చేసినట్లు తెలిసింది. టీఆర్ఎస్ పార్టీనే భారత్ రాష్ట్రీయ సమితిగా మార్చనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. జాతీయ స్థాయిలో పార్టీ పెట్టాలని నిర్ణయించిన కేసీఆర్.. ఈ పార్టీని దేశ రాజధాని ఢిల్లీలోనే ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఢిల్లీ వేదికగానే త్వరలోనే భారత్ రాష్ట్రీయ పార్టీని కేసీఆర్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళితే.. రాష్ట్రంలో ఆయన తనయుడు, మంత్రి కేటీఆర్ కీలకంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఉమ్మడి రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై సోనియా కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

దింపేందుకు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రయత్నాలు ప్రారంభించారు. డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సీపీఎం నేత సీతారాం ఏచూరీ సహా పలువురు విపక్ష నేతలతో సంప్రదింపులు జరిపేందుకు సిద్ధమవుతున్నారు. తదుపరి భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఎవరిని బరిలో దింపాలనే విషయంలో విపక్ష నేతలతో చర్చించడంతో పాటు వారి మనోగతం తెలుసుకునే బాధ్యతను రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు అప్పగించారామె. ఎన్డీయేతర, యూపీయేతర పక్షాలతోనూ మంతనాలు జరపాలని ఖర్గేను సోనియా ఆదేశించినట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఖర్గే విపక్ష నేతలతో చర్చించి రాష్ట్రపతి అభ్యర్థులుగా ఎవరి పేర్లను పరిశీలించాలనే దానిపై కసరత్తు సాగిస్తారు. కాగా రాష్ట్రపతి ఎన్నికకు ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్ ప్రకటించింది. జులై 18న రాష్ట్రపతి ఎన్నికలు జరగనుండగా జులై 21న ఫలితాలు ప్రకటిస్తారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పదవీకాలం జులై 24తో ముగియనుంది. ఎన్నికల్లో 4809 మంది ఓటు హక్కును వినియోగించుకుంటారు.

## నీట్-పీజీ 2021 ఖాళీసీట్ల భర్తీకి మరో కౌన్సిలింగ్ లేదు

మొదటిపేజీ తరువాయి..

వైద్య విద్య, ప్రజారోగ్యాల ప్రయోజనాల కోసమేనని న్యాయస్థానం వివరించింది. కేంద్ర ప్రభుత్వం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ స్టే రౌండ్ కౌన్సెలింగ్‌ను నిర్వహించరాదని నిర్ణయించినపుడు, దానిని నిరంకుశ చర్యగా పరిగణించలేమని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ అనిరుద్ధ బోస్ ధర్మాసనం తెలిపింది.

2022 మే 7న జరిగిన కౌన్సెలింగ్ అనంతరం దాదాపు 1,456 సీట్లు ఖాళీగా ఉండిపోయాయి. దీనిపై జస్టిస్ షా మాట్లాడుతూ, ఖాళీ సీట్లు ఉండటం చాలా సంవత్సరాల నుంచి జరుగుతోందని, ఈ ఏడాది మాత్రమే అది కొత్త విషయం కాదని చెప్పారు. ప్రతి కసరత్తుకు ఓ పరిమితి ఉండాలన్నారు. పదో రౌండ్ కౌన్సెలింగ్ తర్వాత కూడా సీట్లు ఖాళీగా ఉండిపోయే అవకాశం లేకపోలేదన్నారు. ప్రజల ఆరోగ్యానికి నష్టంఏడాదిన్నర తర్వాత హక్కులను విద్యార్థులు కోరకూడదని ధర్మాసనం చెప్పింది. ఏడాదిన్నర గడచిపోయిన తర్వాత ప్రవేశం కల్పించాలని, ప్రజారోగ్యానికి నష్టం కలిగించాలని చెప్పగలమా? అని ప్రశ్నించింది. ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ సమర్పించిన అఫిడవిట్‌లో, 2021 ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కోసం ఉపయోగించిన సాఫ్ట్‌వేర్ క్లోజ్ అయిందని చెప్పారు. ఈ పీజీ కౌన్సెలింగ్‌లో పార్టిసిపేట్ చేసినవారికి సెక్యూరిటీ డిపాజిట్‌ను తిరిగి ఇవ్వడం ప్రారంభమైందన్నారు. పిటిషనర్ చాలా ఆలస్యంగా విజ్ఞప్తి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న నీట్-పీజీ 2022 కౌన్సెలింగ్‌పై దీని ప్రభావం పడే అవకాశం ఉంటుందన్నారు. రెండు విద్యా సంవత్సరాలకు ఏకకాలంలో కౌన్సెలింగ్ నిర్వహించడం కష్టమవుతుందని చెప్పారు.

దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, ఇది మూడేళ్ళ కోర్సు అని, విద్య విషయంలో రాజీ పడకూడదని చెప్పింది. ఉదాహరణకు, ఆరు నెలల నుంచి ఆకలితో ఉన్నవారు ఒక రోజులో అంతా తినేయగలరా? అని ప్రశ్నించింది. విద్య కూడా అటువంటిదేనని తెలిపింది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ తొమ్మిది రౌండ్ల నీట్-పీజీ 2021ను నిర్వహించింది. వీటిలో నాలుగు రౌండ్లు స్టేట్ కౌన్సెలింగ్, నాలుగు రౌండ్లు ఆలిండియా కోటా కౌన్సెలింగ్, ఒక రౌండ్ ఆలిండియా కోటా కౌన్సెలింగ్ ఉన్నాయి. నీట్-పీజీ 2021 ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ముగిసింది. 1,456 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# జాప్యమెందుకు?

మొదటిపేజీ తరువాయి..

గంటకు పైగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు చెప్పుకున్న బాధలను గవర్నర్ విన్నారు. సీరియస్ కేసులకు సంబంధించిన సమస్యలను గవర్నర్ బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని పరోక్షంగా కేసీఆర్ ప్రభుత్వానికి గవర్నర్ చురకలంటించారు. రాజ్ భవన్ ఎలాంటి హద్దులు దాటడం లేదని ఈ సమాజంలో బాధపడుతున్న సమయంలో వారిని ఆదుకొనేందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో మహిళలు ఆనందంగా ఉండాలనేది తన తపన అని గవర్నర్ వ్యాఖ్యానించారు. తెలంగాణలోని మహిళలకు తాను తోడుగా ఉండాలని భావిస్తున్నట్టుగా ఆమె చెప్పారు. ప్రభుత్వానికి బాధిత మహిళలకు మధ్య తాను వారధిగా ఉంటానని కూడా గవర్నర్ హామీ ఇచ్చారు.మహిళలు ఇబ్బంది పడితే తాను చూస్తూ



సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. రాజ్ భవన్‌ను గౌరవించకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. తాను చేసే పనులకు ఎవరు అడ్డం చెప్పినా నేను పట్టించుకోనన్నారు తమిళిసై . తెలంగాణ మహిళల కోసం నా పని కొనసాగుతూనే ఉంటుందన్నారు.

నిరసనకారులను నేను పట్టించుకోనన్నారు. ప్రజల పక్షాన బలమైన శక్తిగా ఉంటానని గవర్నర్ ఈ సందర్భంగా అన్నారు. మహిళలు ఉండలేనని కూడా గవర్నర్ తెలిపారు. ఇబ్బందులు పడిన వారిని ఆదుకొనేందుకు తాను బలమైన శక్తిగా ఉంటానని అన్నారు. తెలంగాణ మహిళలు, సంతోషంగా సురక్షితంగా ఉండాలని కోరుకుంటానని ఆమె చెప్పారు. తెలంగాణ ప్రజల పక్షాన తాను పనిచేస్తానని చెప్పారు. విధానం ఏదైనా కావొచ్చు, ప్రతిదీ ప్రజల కోసమేననే విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తనను విమర్శించిన వాళ్లను పట్టించుకోనని ఈసందర్భంగా గవర్నర్ వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ పతనం ప్రారంభమైంది

మొదటిపేజీ తరువాయి..

అరిగోసా పెడుతున్నారని, ద్రోహులను సంకన వేసుకొని తిరుగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఆర్టీసీ ప్రయాణీకులతో మట్లాడేందుకే జూబ్లీ బస్టాండుకు వెళ్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. అంతకు ముందు జేబీఎస్ పేరుతో డీజీపీ కార్యాలయం ముట్టడికి వెళ్తారన్న అనుమానంతో సంజయ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అర్థరాత్రి బీజేపీ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి ని ఘట్‌కేసర్ సమీపంలో పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 2న అమరుల యాదిలో ఉద్యమ ఆకాంక్షల సాధన సభ నిర్వహించారు. ఈ సభలో సీఎం కేసీఆర్‌పై స్కిట్ చేసి అగౌరవపరిచారంటూ జిట్టాపై కేసు నమోదైంది. దీంతో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. జిట్టాను అరెస్టు చేయటాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ డీజీపీ కార్యాలయం ముట్టడికి వెళ్తారన్న అనుమానంతో ముందస్తుగా ఆయనను హౌస్ అరెస్టు చేశారు. డీజిల్ సెస్సు పేరుతో ఆర్టీసీ బస్సు టికెట్ల పెంపుపై ఆందోళన చేపట్టారు బండి సంజయ్. సికింద్రాబాద్‌లోని జేబీఎస్ కు వెళ్లారు. జగిత్యాల వైపు వెళ్లే బస్సులో ప్రయాణికులతో మాట్లాడి ఛార్జీల పెంపుపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు బండి సంజయ్. ఆర్టీసీ ఛార్జీలను 60 శాతం పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్ స్టేషన్‌వద్ద బీజేపీ శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టాయి. దీనిలో భాగంగా సంజయ్ అక్కడికి చేరుకుని ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడారు. పేదలకు ఆర్టీసీ బస్సులే దిక్కు అని చెప్పారు. మూడేళ్లలో ఐదు సార్లు ఛార్జీలు పెంచారని ఆయన విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని.. ఆ కుట్రలో భాగమే ఛార్జీల పెంపు అని సంజయ్ ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులకు రెండు పీఆర్సీలు, ఆరు డీఏలు కూడా ఇంకా చెల్లించలేదని ఆయన విమర్శించారు. తొలుత జేబీఎస్ వద్దకు బండి సంజయ్ వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. బంజారాహిల్స్‌లోని ఆయన ఇంటివద్దకు భారీగా చేరుకుని గృహనిర్బంధం చేశారు. ఆ తర్వాత పోలీస్ ఎస్కార్ట్‌తోనే సంజయ్ జేబీఎస్‌కు వెళ్లి ప్రయాణికులతో మాట్లాడారు.

## 16 రాజ్యసభ స్థానాలకు కొనసాగుతోన్న పోలింగ్

న్యూఢిల్లీ, జూన్10(): నాలుగు రాష్ట్రాల్లో పదహారు రాజ్యసభ స్థానాలకు గాను ఈ ఉదయం మొదలైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు కొనసాగనుంది. సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడుతారు. మొత్తం 57 స్థానాలకు ఎన్నికలు ప్రకటించగా 41 స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక ఏకగ్రీవమయ్యింది. మిగిలిన 16 స్థానాలున్న మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, హరియాణాల్లో పోలింగ్ కొనసాగుతోంది. అయితే, వీటిని భాజపా, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రసవత్తరంగా మారాయనే చెప్పవచ్చు. కొన్ని రోజుల నుంచే తమ తమ ఎమ్మెల్యేలను ప్రత్యేక శిబిరాలకు తరలించిన పార్టీలు గెలుపు కోసం కృషి చేస్తున్నాయి. బేరసారాల ఆరోపణలు రావడంతో ఎన్నికల కమిషన్ కూడా పరిశీలకులను రంగంలోకి దించింది. మొత్తం 57 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు ప్రకటించగా ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిషా, మధ్యప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, ఝూర ండ్‌తోపాటు తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 41 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అయితే, మహారాష్ట్ర, రాజస్థాన్, హరియాణా, కర్ణాటక రాష్ట్రాల్లో ఖాళీల కంటే ఎక్కువ మంది అభ్యర్థులను పార్టీలు రంగంలోకి దించడంతో అక్కడ పోలింగ్ అనివార్యమయ్యింది. ఈ నాలుగు రాష్ట్రాల్లోని 16 స్థానాలకు ఈ ఉదయం తొమ్మిది గంటలకు పోలింగ్ ప్రారంభంకాగా ఈ సాయంత్రం నాలుగు గంటలవరకు కొనసాగనుంది. ఐదు గంటలకు జరిగే ఓట్ల లెక్కింపులో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఈ పోటీలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్‌లు ఉండగా.. కాంగ్రెస్ నుంచి జైరాం రమేష్, రణ్‌దీప్ సూర్జేవాలా, ముఖుల్ వాస్నిక్ వంటి ప్రముఖ నేతలు ఉన్నారు.మహారాష్ట్రలో మొత్తం 6 స్థానాలకు గాను శివసేన 2, కాంగ్రెస్, ఎన్సీపీ చెరో స్థానానికి పోటీకి సిద్ధమయ్యాయి. భాజపా కూడా మూడు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీలు ఒక్కోస్థానంలో.. 106 సభ్యులున్న భాజపా రెండుస్థానాల్లో తేలికగా గెలువగలవు. కేవలం ఆరో స్థానం కోసమే ఇరు పార్టీల మధ్య హోరాహోరీ పోరు కొనసాగుతోంది. నాలుగు స్థానాలకు ఎన్నికలు జరుగుతోన్న కర్ణాటకలో ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. భాజపాను ఓడించాలంటే తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి కాంగ్రెస్ పార్టీని కోరారు. మరోవైపు రాజస్థాన్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలుకు పోలింగ్ జరుగుతుండగా రెండు స్థానాల్లో మాత్రం గట్టి పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ రెండు స్థానాలు, భాజపా ఒక స్థానం సులువుగా గెలుచుకునే వీలుండగా.. సుభాష్ చంద్ర రూపంలో మరో అభ్యర్థి బరిలోకి దిగడంతో ఇరు పార్టీలకు గట్టి పోటీ నెలకొంది. హరియాణాలో రెండు స్థానాలకు పోలింగ్ కొనసాగుతోంది.

## బీజేపీ మాజీ నేతల వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా కలకలం

మొదటిపేజీ తరువాయి..

చిన్నపిల్లలతో సహా వందల మంది నూపుర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. ఈ నిరసనలతో తమకు ఎలాంటి సంబంధం లేదని జామా మసీద్ నిర్వాహకులు వెల్లడించారు. జామా మసీద్‌తో పాటు యూపీ, సహారన్‌పూర్, మొరాదాబాద్ మసీదుల వద్ద కూడా శుక్రవారం ప్రార్థనల తర్వాత నూపుర్ కామెంట్లపై నిరసనలు చేపట్టారు. శుక్రవారం ప్రార్థనల తర్వాత జామా మసీదు వెలుపల ఢిల్లీలో నిరసలు చెలరేగాయి. నూపుర్ శర్మను అరెస్ట్ చేయాలని



నిరసనకారులు డిమాండ్ చేశారు. లక్నో, కాన్పూర్, ఫిరోజాబాద్ వంటి ఇతర నగరాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టేలా పోస్టు చేసినందుకు గానూ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. దేశంలోని అధికార పార్టీ అధికార ప్రతినిధుల వ్యాఖ్యలపై అనేక ముస్లిం మెజారిటీ దేశాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్ట్ చేసినందుకు నూపుర్ శర్మ, నవీన్ జిందాల్‌పై బీజేపీ వేటు వేసింది. ఈ ఘటనపై దుమారం రేగడంతో నూపుర్ క్షమాపణలు కూడా చెప్పారు. అదే సమయంలో వేర్వేరు చోట్ల వీళ్లపై కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ వివాదం చల్లారడం లేదు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. శుక్రవారం ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లింలు ఆందోళనకు దిగారు. మహ్మద్ ప్రవక్తపై మాజీ బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై బీజేపీకి వ్యతిరేకంగా ముస్లిం సంఘాలు నినాదాలు చేస్తూ మక్కా మసీద్ నుంచి చార్మినార్ వరకు ర్యాలీ తీశాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చార్మినార్ వద్ద పోలీసు బలగాలు భారీ సంఖ్యలో మోహరించాయి.

# బస్‌పాస్‌లపై ఆర్టీసీ భారం

### రూట్ బస్‌పాస్‌ల ఛార్జీలు భారీగా పెంచిన ఆర్టీసీ

హైదరాబాద్, జూన్10(: చమురు ధరలు విపరీతంగా పెరగడంతో ప్రయాణికుల బస్‌పాస్‌లపై పెను ప్రభావం చూపింది. ఆర్టీసీ పిడుగుపాటులా పెంచిన చార్జీలతో ప్రయాణికులపై అశనిపాతమే అయింది. కోవిడ్ కారణంగా రెండేళ్ల పాటు ఆఫ్‌లైన్ చదువులతో ధక్కామొక్కీలు తిన్న విద్యార్థులు.. ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న పరిస్థితులతో స్కూళ్లు, కాలేజీలకు, ఉద్యోగాలకు వెలుతున్నారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ పెంచిన బస్‌పాస్ చార్జీలు గ్రేటర్‌లోని లక్షలాది మంది ప్రయాణికులు బెంబేలెత్తిస్తున్నాయి. ఇప్పటి వరకు కేవలం రూ.165 తో నెల రోజుల పాటు ప్రయాణం చేసినవారు.. ఇక నుంచి ఏకంగా రూ.400 చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా బస్‌పాస్ చార్జీలను పెంచడంతో పాటు రెండు దశాబ్దాల క్రితం నాటి రాయితీలను కూడా సవరించడంతో భారం రెండింతలైంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రయాణికులకు ఆర్టీసీ చార్జీలే గుదిబండగా మారాయి. మరోవైపు విద్యార్థుల బస్‌పాస్ రాయితీల నుంచి ఆర్టీసీ క్రమంగా తప్పుకొనేందుకే ఈ భారాన్ని మోపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామం పట్ల విద్యార్థి, ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. సుమారు 5 లక్షల మంది విద్యార్థులు నెలవారీ, మూడు నెలల సాధారణ బస్‌పాస్‌లతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పాస్‌లు,రూట్ పాస్‌లను ఎక్కువగా వినియోగిస్తున్నారు. జిల్లా బస్సుల్లో నగర శివార్ల వరకు అనుమతించే బస్‌పాస్‌లు కూడా ఉన్నాయి. మూడు నెలల పాటు సిటీ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు తీసుకొనే క్వార్టర్లీ పాస్ ధర రూ.490 నుంచి ఇప్పుడు ఏకంగా రూ.1200కు పెరిగింది. ప్రతి రోజు ఒకే మార్గంలో రాకపోకలు సాగించేందుకు తీసుకొనే రూట్‌పాస్‌లు 8 కిలోమీటర్ల వరకు రూ.200 ఉండగా ప్రస్తుతం రూ.600కు పెంచారు. అయితే బస్సు చార్జీలకన్నా ఆటో చార్జీలే నయం అంటూ ప్రయాణికులు అంటున్నారు. కొంతదూరంలో వున్నా ఆర్టీసీ టికెట్ ధరలు 30 నుంచి 45 వుంటున్నాయని సమాచారం. కాగా.. అదే ఆటో చార్జీలైతే 25 నుంచి వసూలు చేస్తున్నాని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణాలకు ఇబ్బంది కలిగించకుండా ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## టెట్‌ను వాయిదా వేయండి

మొదటిపేజీ తరువాయి..

ట్వీట్ చేశారు. 'ఆర్ఆర్ఆర్‌బీ జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్ష, టెట్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పరీక్ష. కాబట్టి టెట్ పరీక్షను మరో రోజు నిర్వహించుకునే అవకాశం ఉంటుంది. వెంటనే తెలంగాణలో టెట్ పరీక్షను వాయిదా వేయాలి' అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఇదిలా ఉంటే టెట్ పరీక్షను వాయిదా వేయాలనే వాదన రావడం ఇదే తొలిసారి కాదు. కొన్ని రోజుల క్రితం కొంతమంది అభ్యర్థులు టెట్ పరీక్షను వాయిదా వేయాలని కేటీఆర్‌కు ట్విట్టర్ వేదికగా విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. సదరు ట్వీట్స్‌ను విద్యాశాఖమ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రీట్వీట్ చేసిన కేటీఆర్. పరీక్షల వాయిదా విషయంపై ఆలోచించండి అంటూ ట్వీట్ చేశారు. అయితే దీనిపై సబితా అప్పట్లోనే ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో టెట్‌ను వాయిదా వేయమని. పరీక్షకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. తాజాగా రేవంత్ రెడ్డి ట్వీట్‌తో ఈ అంశం మరో సారి తెరపైకి వచ్చింది.ఇక జూన్ 12న జరగాల్సిన టెట్ పరీక్ష కోసం సర్వం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హాల్ టికెట్‌లు విడుదల కూడా చేశారు. టెట్ పరీక్ష అనంతరం పరీక్షా ఫలితాలను ఈ నెల 27న విడుదల చేయనున్నారు. ఆర్ఆర్‌బీ పరీక్షలు సైతం జూన్ 12న మొదలై 17 వరకు కొనసాగనున్నాయి. ఈ పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా షాలిమార్-సికింద్రాబాద్, బిలాస్‌పూర్-సికింద్రాబాద్, భువనేశ్వర్-తంబారామ్, గుంటూరు-భద్రక్ స్టేషన్ల మార్గాలలో ఈ నెల 10, 11, 13 తేదీలలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోన్న విషయం తెలిసిందే.



# ఈసారి మట్టి వినాయకుడే

### ఈసారి 50 అడుగుల మట్టిగణపతి

## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు తొలిపూజ

హైదరాబాద్, జూన్10(: 'నిర్మల్ ఏకాదశి'ని పురస్కరించుకుని ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు తొలి పూజ (కర్ర పూజ) శుక్రవారం సాయంత్రం జరిగింది. ఖైరతాబాద్‌లో గతానికి భిన్నంగా ఈ ఏడాది మట్టి



వినాయకుడిని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ కన్వీనర్ సందీప్, ఉపాధ్యక్షుడు మహేష్‌యాదవ్ తదితరులు మాట్లాడారు. గత ఏడాది ఉత్సవాల సమయంలో మట్టి విగ్రహాలనే వాడాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. విగ్రహం 50 అడుగుల ఎత్తు ఉండనుందని తెలిపారు. ఈనెల 24న హైకోర్టులో వినాయక విగ్రహాల తయారీపై వాదనలు ఉన్నాయని, ఆ రోజు వచ్చే తీర్పును బట్టి స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులతో విగ్రహ ఏర్పాటుపై గురువారం సెంట్రల్ జోన్ డీసీపీ సమావేశం జరిగింది. అనంతరం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు కమిటీ ప్రకటించి, ఆ సమావేశంలో మట్టి విగ్రహం ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పడంతో పోలీసుల ఒత్తిడి ఉండొచ్చని ప్రచారం జరిగింది. ఉత్సవ కమిటీ మాత్రం.. తమపై ఎవరి ఒత్తిడి లేదని, పోలీసులు పిలిచి కర్రపూజ, ఉత్సవాల నిర్వహణపై మాట్లారని తెలిపింది.

# మలేషియా సంచలన నిర్ణయం

### మరణశిక్షను రద్దుచేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,జూన్10 : మలేషియా సంచలన నిర్ణయం తీసుకుంది. హత్య, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తదితర తీవ్రమైన నేరాలకు మలేషియా దేశంలో మరణశిక్ష తప్పనిసరి. ఐతే మలేషియా ప్రభుత్వం కొన్ని నేరాల్లో విధించే తప్పనిసరి మరణశిక్షను రద్దు చేయడానికి అంగీకరించినట్లు తెలిపింది. 2018లోనే అధికారాన్ని చేజిక్కించుకున్న సంస్కరణవాద కూటమి మరణశిక్షను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

ఐతే రాజకీయ ప్రత్యర్థులు, బాధితుల కుటుంబాల నుంచి వచ్చిన వ్యతిరేకత కారణంగా ఈ మరణశిక్ష రద్దు నిలిచిపోయింది. ప్రస్తుతం కేబినేట్ మరణ శిక్షను రద్దు చేసేందుకు సమ్మతించినట్లు న్యాయశాఖ మంత్రి వాన్ జునైది తువాంకు జాఫర్ తెలిపారు. కానీ ఈ మరణశిక్షకు ప్రత్యామ్యాయంగా ఎలాంటి శిక్షలు విధించవచ్చనే దానిపై తదుపరి అధ్యయనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.అంతేకాదు ఈ విషయంపై నిర్ణయం అన్ని పార్టీల హక్కులను రక్షించే విధంగా ఇవ్వడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మార్పులు చేయడానికి పార్లమెంట్‌లో చట్టం చేయవలసి ఉంటుందన్నారు. పైగా ఇది పూర్తి స్థాయిలో అమలు కావడానికి కూడా కాస్త సమయం పడుతుందని అన్నారు.మానవ హక్కుల ఆసియా డిప్యూటీ డైరక్టర్ ఫిల్ రాబర్ట్‌సన్ తప్పనిసరి మరణశిక్షను తొలగిస్తామని మలేషియా బహిరంగంగా



ప్రకటించడం ఒక ముఖ్యమైన ముందడుగుగా అభినందించారు. ఐతే మలేషియాలో ఇంతవరకు వరుసగా అధికాలోకి వచ్చిన ఇతర ప్రభుత్వాలు ఈ మరణశిక్షను రద్దు చేస్తాం అంటూ... మాటలకే పరిమితం చేశాయే తప్ప ఆచరణలోకి తీసుకు రావడంలో విఫమయ్యాయి.

## గండి హనుమాన్ ఆలయం వద్ద రాముని విగ్రహ ఆవిష్కరణ



మెట్ పల్లి జూన్ 10 (ప్రజామంటలు): కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సొంతగా నిధులతో నిర్మాణం చేసిన గండి హనుమాన్ ఆలయం వద్ద రాముని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి. దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. ముందుగా యజ్ఞ హెూమము రాముని విగ్రహం వద్ద సీతారాముల హనుమంతుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. అనంతరం సీతారాముల కళ్యాణం ఘనంగా ఎమ్మెల్యే దంపతులు నిర్వహించారు. హార్బర్ కాల్ వెళ్ళ డబుల్ బెడ్ రూమ్ లను ప్రారంభం చేసిన అనంతరం మెట్టుపల్లి పట్టణంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయుడు సంజీవ్ విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలి అన్న ఉద్దేశంతో నా చిన్ననాటి స్నేహితుడు క్లాస్ మెంట్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఏర్పాటుచేసిన ఉచిత కోచింగ్ శిక్షణ కేంద్రాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోచింగ్ సెంటర్ లో మంచిగా ఏకాగ్రతగా పట్టుదలతో చదువుకోవాలని కొన్ని రోజుల పాటు సెల్ ఫోన్ పక్కన పెట్టి చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని నూతన ఉద్యోగాలు నియామకం చేసిన కేసీఆర్ కి ధన్యవాదాలు అని, వాటిని సాధించుకునే ఎందుకు ఈ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జనగామలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వైఎస్ఆర్ టిపి



జనగామ జూన్ 10 (ప్రజామంటలు):పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొని ముందుకు సాగుతున్న వైఎస్ఆర్టిపి, పార్టీ అధినేత్రి షర్మిల ఆదేశాలతో గడప గడప వైఎస్ఆర్ టిపి ప్రోగ్రాం విస్తృతంగా కొనసాగుతున్న విషయం చాలా సంతోషంగా ఉందని జనగామ జిల్లా వైఎస్సార్ టిపి అధ్యక్షుడు గౌరవబోయిన సమ్మయ్య తెలిపారు. జనగామ జిల్లాలో వైఎస్సార్ టిపి తరఫున జనం గుండెల్లో స్థానం సంపాదించుకుంటు ముందుకు సాగుతోందని ఇప్పటికే పదిమందికి సాయం చేశామని ఇకముందు కూడా చేస్తామని వైఎస్సార్ టిపీలో షర్మిల సీఎం అయ్యే వరకు పదవులు ఆశించకుండా ప్రజాసేవకే అంకితం అవుతామని తెలిపారు. జనగామ జిల్లాలో 14వ వార్డ్ లోని మైదారి ఎలేంద్రకు చేవెళ్లి స్వామి జనగామ జిల్లా వైఎస్సార్ టిడిపి కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఇంకా ఇలాంటివి ఎన్నో చేస్తామని రాజశేఖర్ వారసురాలిగా ముందుకు వచ్చిన షర్మిలకు సీఎం అయ్యేదాకా గ్రౌండ్ వర్క్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షురాలు వసంత, పట్టణ అధ్యక్షుడు వెంకటరత్నం, బచ్చన్నపేట అధ్యక్షుడు శ్రీకాంత్, సుధ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతిలో పారిశుధ్యంపై అవగాహన




జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణంలో 4వవిడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 7,8,22 వార్డులలో వార్డులనుసందర్శించి, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వార్డుల్లో మొక్కలు నాటిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ లు వనరాసి మల్లవ్వ, తిరుమలయ్య, వల్లపు రేణుక మొగిలి, పులి రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు చుక్క నవీన్, క్యాదాసు నవీన్, బొడ్లా జగదీష్, కూతురు రాజేష్, గుగ్గిల్ల హరీష్, పంభాల రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు ధుమల రాజ్ కుమార్, పట్టణ యూత్ అధ్యక్షుడు కత్రొజ్ గిరి, పట్టణ ఎస్టీ సెల్ బిక్షపతి, మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు కట్ట పుష్ప, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, జేడి, అడువాల లక్ష్మణ్, సుధాకర్, శరత్ రావు, భోగ అరవింద్, మహేష్, ముఖేష్ ఖన్నా, కోటేశ్వర రావు, కొలగాని సత్యం, పులి నర్సయ్య, సుమన్ రావు, అంజయ్య గౌడ్, క్రాంతి, ఏనుగుల రాజు, రాము, నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

### లేదంటే దళిత ఎంపీలు అందరూ రాజీనామా చేయాలి



భీమదేవరపల్లి జూన్ 10 (ప్రజామంటలు): కరెన్సీ నోట్లపై ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెప్యాల ప్రకాష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్బీఐని స్థాపించిన అంబేద్కర్ ను మర్చిపోవడం చాలా బాధాకరం అన్నారు. దేశంలో ఉన్న దళిత ఎంపీలు పార్లమెంట్ సమావేశంలో పార్లమెంటును స్తంభింప చేసి అంబేద్కర్ ఫోటో పెట్టాలని డిమాండ్ చేయాలని, లేదంటే అందరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్, దళిత సంఘం నాయకుడు పొన్నాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభం లోపే ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక వసతులు కల్పించాలి

- ప్రభుత్వ విద్యాసంస్థలపై టీఆర్ఎస్ సర్కారు సవతి తల్లి ప్రేమ
- ఏఐఎస్ బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి




కరీంనగర్ జూన్ 10 (ప్రజామంటలు): విద్యా సంవత్సరం ప్రారంభం లోపే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్ బీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ లో ఏఐఎఫ్ బీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట పేరిట చేపడుతున్న మన ఊరు మన బడి కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. తక్షణమే నిధులు విడుదల చేసి ప్రణాళిక బద్దంగా ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విధ్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో ఇంచార్జి ఎంఈవోలతో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల లేక పేద విధ్యార్థులు నాణ్యమైన విద్యనభ్యసించలేకపోతున్నారని, తక్షణమే కాంట్రాక్ట్, జూనియర్ లెక్చరర్లను రిక్రూట్మెంట్ చేయాలన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ లేక పై చదువుల కోసం కళాశాల సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విధ్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మానవతా కోణంలో ఆలోచించి పెండింగ్ రీయంబర్స్ మెంట్ బకాయిలు రాక తక్షణమే విడుదల చేసి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలను ఆధుకోవాలన్నారు. విడుదల చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఏఐఎస్ బీ ఆద్వర్యంలో ఆందోళలనలు చేపడతామని హెచ్చరించారు. మరో వైపు ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజు రోజుకూ మితిమీరిపోతోందని, చదుకోవాల్సిన విధ్యార్థలు చదువు కొనుక్కునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విధ్యాసంస్థలు ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కే విధంగా తోక పేర్లతో విధ్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా ప్రకటించుకుంటూ ప్రలోభాలకు గురిచేసి నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఏసీ, ఏటెక్నో ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని నిలువు దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్, మహేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ, రాష్ట్ర కోశాధికారి కేశిరెడ్డి రోహిత్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సబ్యులు నాగరాజు, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి గుదిబండగా మారిన కరెంట్ బిల్లులు

- విద్యుత్తు బిల్లులో కొత్త వడ్డింపు
- స్థిర ఛార్జీల పేరిట కోట్లలో వసూలు
- పెంచిన విద్యుత్ అదనపు చార్జీలను వెంట వెంటనే తగ్గించాలి



చిగురుమామిడి జూన్ 10 ( ప్రజామంటలు): కరెంటు బిల్లును చూస్తేనే వినియోగదారుల గుండెజారి గల్లంతవుతోందని ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలతో బెంబేలెత్తుతున్న సామాన్య ప్రజలు ప్రస్తుతం కరెంటు ఛార్జీల లెక్కలను సరిచూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు పెంచిన సమయంలో గృహ వినియోగానికి 0.50 పైసలు, వాణిజ్య వినియోగానికి రూ.1 పెంచిన ఛార్జీలు ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చాయన్నారు. అప్పటి నుంచి విద్యుత్తు బిల్లును చూడాలంటేనే వినియోగదారుడు హడలిపోయే పరిస్థితులు నెలకొన్నాయని దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రూ.వేలల్లో రావడంతో వినియోగదారుడు అవాక్కవుతున్నాడని. ఎన్నడూ లేనిది పెద్ద మొత్తంలో బిల్లు రావడం ఒకవంతైయితే దీనికి స్థిర ఛార్జీలు (ఫిక్స్) తోడయ్యాయని ఆయన ఆరోపించారు. దీనికి ముందే ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి ఛార్జీలు(డెవలప్మెంట్) పేరిట సాంక్షన్లోడ్ పెంచి వినియోగదారులపై అభివృద్ధి ఛార్జీలు (డెవలప్మెంట్) వసూలు చేస్తున్నారని దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఆరోపించారు. స్థిర ఛార్జీ 1 కేవీఏ కు రూ. 20 చొప్పున ఎంత లోడ్ ఉంటే ఆ మేరకు ప్రతినెలా ఛార్జీల రూపంలో చెల్లించాలి. కానీ మీటర్ లోడ్ 6 కేవీఏ ఉంటే రూ. 120 అప్పనంగా చెల్లించాల్సి వస్తోందని దీనికి తోడు కరెంటు ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఎక్సైజ్ డ్యూటీ, టారిఫ్ డిఫరెన్స్ ఇలా వినియోగదారుడి నడ్డి విరిచే ప్రయత్నం జరుగుతోందని ఆయన వివరించారు. విద్యుత్తు సంస్థ అవకాశం దొరికిన ప్రతిచోట ఏదో ఒక రూపంలో వినియోగదారుడి నుంచి డబ్బులు వసూలు చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఇది సామాన్యుడి నడ్డి విరగొట్టినట్టే అవుతుంది కాబట్టి పెంచిన అదనపు చార్జీలనూ వెంటనే తగ్గించి సామాన్యులపై భారం పడకుండా చూడాలని దాసరి ప్రవీణ్ కుమార్ నేత డిమాండ్ చేశారు.

## ముగిసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- 42,382 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు
- 2,225 మంది రైతుల నుండి దాన్యం కొనుగోలు
- సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి



చిగురుమామిడి జూన్ 10 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సింగిల్విండో ఆధ్వర్యంలో ఒక లక్ష 42,382క్వింటాళ్ల వరి ధాన్యాన్ని ఈ యాసంగి సీజన్లో కొనుగోలు చేసినట్లు సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు. సింగిల్విండో ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలంలోని 12కొనుగోలు కేంద్రాల్లో 2,225మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామని సంతోషం వ్యక్తం చేశారు.ప్రభుత్వ మద్దతు ధర 1960రూపాయలతో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన రైతులకు విడతలవారీగా డబ్బులు జమ అవుతున్నట్లు పేర్కొన్నారు. మిగతా రైతులకు కూడా త్వరలోనే డబ్బులు అకౌంట్లో జమ అవుతాయని వివరించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు, సివిల్ సప్లై డిఎం, డీఎస్ఓ, డిసి ఓలకు, మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సహకరించిన సింగిల్ విండో పాల కవర్గ సభ్యులకు, విండో సిబ్బందికి, రైతులకు, ట్రాక్టర్ యజమానులకు హమాలీ సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాల వారీగా దాన్యం కొనుగోలు చేసిన వివరాలు రేకొండ-24,898, బొమ్మనపల్లి-13,080, ఉల్లంపల్లి -7,980, సుందరగిరి -13,780, కొండాపూర్ -9,300, నవాబ్ పేట -16,300, గాగిరెడ్డి పల్లి -4,380, గునుకులపల్లి -9,020, ఒగులాపూర్ -3,544, రామంచ -14,100, చిన్న ముల్కనూర్-16,200, సీతారాంపూర్ -9,840 క్వింటాళ్ల వరిధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. చివరగా జోగిన కొంత మంది రైతులకు ఇంకా అకౌంట్లలో డబ్బులు జమ కాలేదు కూడా రెండు మూడు రోజుల్లో డబ్బులు జమ అవుతాయని చైర్మన్ తెలిపారు.

### కేంద్రంలో సంపూర్ణ అధికారం కలిగి ఉండి వర్గీకరణ చేయకుండా

## మాదిగలను వంచిస్తున్న బిజెపి



జనగామ జూన్ 10 (ప్రజామంటలు): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తు కేంద్రంలో సంపూర్ణ అధికారం ఉండి అనుకూలమంటూనే పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా మాదిగల్ని నమ్మించి నయవంచన చేస్తూ మోసం చేస్తున్న బీజేపీ నే మాదిగల ప్రధాన దోషి అని ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాదిగ మండిపడ్డారు. రాగల్ల ఉపేందర్ మాదిగ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తలపెట్టిన మాదిగల సంగ్రామ యాత్ర పాదయాత్ర శుక్రవారంతో మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జులై 02న వర్గీకరణ సాధనకు సడక్ బంద్ జాతీయ రహదారుల దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఎనిమిది ఏళ్ళు గడుస్తున్నా కూడా ప్రభుత్వాలపై పైసా భారం పడని న్యాయమైన సమస్యను పరిష్కరించకుండా తీరని ద్రోహం చేస్తుందని అన్నారు. మొదటి రోజు జనగామ నుండి యశ్వంతపూర్ కు చేరుకుని బస చేయగా, రెండవ రోజు యశ్వంతపూర్, చౌడారం, మరిగడి, చైతన్య సభలను పెట్టుకొని టాకియతండా మీదుగా ఎర్రగొల్లపహాడ్ చేరుకుంది. 3వరోజు ఎర్రగోళ్లపహాడ్, అడవికేషపూర్, వెంకిర్యాల క్రాస్, ఎ.సి.రెడ్డి నగర్ మీదుగా గానుగుపహాడ్ కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు ఎంఆర్పిఎస్ జిల్లా కో-కన్వీనర్లు బొట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, నేతలు పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, పొట్టి రమేష్ మాదిగ, మూటకోరు వెంకటేష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, ప్రసాద్ మాదిగ, కరుణాకర్ మాదిగ, ఇనుముల ప్రభాస్ మాదిగ, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



మల్లాపూర్ జూన్ 10 (ప్రజామంటలు): మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందే ఆలస్యంగా అందులోనూ పూర్తి నిర్మాణాలు జరగలేదు. సుమారు 5 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఇవ్వాల్సి ఉండగా కోరుట్ల, మెట్ పల్లి చెరో 60 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం చేసేందుకు రావడం సిగ్గు చేటు. నిజంగా మంచి కార్యక్రమం చేస్తే తారక రామారావు ఎందుకు భయపడాలి. తప్పు చేస్తున్నావు కాబట్టే పోలీసు పహారా కింద భయపడుతూ పర్యటన చేస్తున్నావు. మంత్రి తారకరామారావు పర్యటన నేపథ్యంలో ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తున్న కార్మికులు, కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో రైతులు బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి మామిడి రాజశేఖర్ రెడ్డి, మరియు కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, జలీల్, గణేష్, అక్బర్, రహీమ్, రుత్త నారాయణ టీపీసీసీ మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితులు భగవంతుని ప్రతి రూపాలు

- 90 వేల ఆర్థిక సహాయాన్ని పూర్వ విద్యార్థులు



భీమదేవరపల్లి జూన్ 10 (ప్రజామంటలు): మండలంలోని ములుకనూర్ జి.పా.ఉ.పా. కు చెందిన పూర్వ విద్యార్థి హింగే రమేష్ కు తమ ఆర్థిక చేయుతను అందించారు. రమేష్ కి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. పదవ తరగతి 1988-1989 బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితులు అంటే భగవంతుని ప్రతి రూపాలు అని మరొక్కసారి రుజువు చేసిన ములుకనూర్ పదవ తరగతి బ్యాచ్ పూర్వ స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసిన రమేష్ కి మనోధైర్యం చెప్పి నీకు ఎల్లప్పుడు అండగా ఉంటామని, ఏ లోటు లేకుండా, ఎలాంటి ఇబ్బంది ఉన్న తోడుగా వుంటామని హామీ ఇచ్చారు. తనకి అండగా నిలిచిన స్నేహితుల రూపంలో భగవంతుణ్ణి చూస్తున్నానని హింగే రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే మండలంలోని ములుకనూర్ జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్న పూర్వ విద్యార్థి హింగే రమేష్ 15 సం.ల క్రితం విద్యుత్ షాక్ తో గుర్రై లేవలేని, నడవలేని స్థితిలో అనారోగ్యంతో మంచానికి పరిమితం అయ్యాడు. తమతో చదువుకున్న తమ స్నేహితుడు అనారోగ్యంతో మంచాన పడటంతో స్నేహితులు తమ తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేసి ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి స్నేహానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హింగే రజిత - రమేష్, గుడికందుల విజయ లక్ష్మి, చిదురాల ఉషశ్రీ, కాశిరెడ్డి ఆదిరెడ్డి, బత్తిని కొమురెల్లి, గౌడ చంద్రబాబు, బైరి అశోక్, కోదురుపాక శ్రీనివాస్, నల్లగొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రవి యాదవ్ జన్మదిన వేడుకలు



జనగామ జూన్ 10 (ప్రజామంటలు): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత రవి యాదవ్ జన్మదిన వేడుకలు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి చౌడారం ఎం.పి.టి.సి. సలేంద్ర శ్రీనివాస్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్ నామాల రాజు, బండారు శ్రీనివాస్, వేముల మల్లేశ్ జయ మల్లేశ్, దేవర సత్యనారాయణ, మహేశ్వరం శ్రీనివాస్, బత్తిని నిఖిల్, బండవరం నరేష్, కొండ శ్రీనివాస్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్గా ఫయాజ్, సౌడ మహేష్, బెజడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలకు బాడీ ఫ్రిజర్లు అందజేసిన శ్రీనివాస్

- అభినందించిన సర్పంచులు రమేష్, భారతి




తిమ్మాపూర్ జూన్10 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికి చెందిన బుధారపు శ్రీనివాస్ జన్మదిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం జరిపే సేవా కార్యక్రమాలలో భాగంగా జూన్ 10 శుక్రవారం శ్రీనివాస్ తండ్రిగారైన కీ.శే. బుధారపు లస్మయ్య జ్ఞాపకార్ధంగా డెడ్ బాడీ ఫ్రీజర్లు నుస్తులాపూర్ మరియు పర్లపల్లి గ్రామాల ప్రజల సౌకర్యార్థం కొరకు రెండు గ్రామాల సర్పంచులు రావుల రమేష్, మాధాడి భారతి పాలకవర్గాలకు అందజేశారు. ఈ సందర్భంగా నుస్తులాపూర్ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.... శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా అందజేసిన బాడి ఫ్రిడ్జ్ గ్రామాలలో చాలా ఉపయోగకరమని అభినందించి అతనికి గ్రామ పంచాయితీ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా స్థానిక ఎంపిటిసి తిరుపతి రెడ్డి వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్, కంకిరాల రమేష్ గ్రామంలో సీసీ కెమెరాలు బిగించారన్నారు. ఇలాగే ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వ్యాపారస్తులు, రియల్టర్లు గ్రామం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి కొత్త తిరుపతిరెడ్డి ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన పురపాలక శాక మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్.

# అన్నదాతలకు తప్పని పెట్టుబడి ప్రహసనం !

రైతులకు ఏటా పెట్టుబడి ఓ ప్రహసనంగా మారింది. బ్యాంకర్లతో మీటింగ్‌లు పెట్టి లక్ష్యం నిర్దేశించినా అంత సులువుగా రుణం దక్కడం లేదు. ఏటా బ్యాంకర్ల సమావేశంలో లక్ష్యాలు నిర్దేశిస్తున్నా ఆ లక్ష్యాలు చేరుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు రైతులను పురుగులుగానే చూస్తున్నారు. వారికి రుణాలు ఇవ్వడం అన్నది లక్ష్యంగా ఆలోచించడం లేదు. వానాకాల సీజన్ మొదలు కావడంతో అన్న దాతలు పంట రుణాల కోసం బ్యాంకులకు పరుగులు పెడుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉంది. అధికారుల ముందు తలూపడం తప్ప రుణాలు ఇవ్వడంలో పెద్దగా బ్యాంకర్లు స్పందిం చడం లేదు. ఇది ఏటా జరుగుతన్న తంతే. ఖరీఫ్‌లో వ్యవసాయ రుణాలకు సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఎపి సిఎం జగన్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఖరీఫ్‌లో రుణ పంపిణీ లక్ష్యాలను ఎందుకు చేరుకోలేక పోయామనే విషయంపై బ్యాంకులు దృష్టిపెట్టాలని సూచించారు. సకాలంలో పెట్టుబడి అందించేలా నిర్దిష్ట విధానాలు అమలు కావడం లేదు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నపాలకులు క్షేత్రస్థాయిలో సమస్యలను పట్టించుకోవడం లేదు. ఎంత యంత్రాంగం ఉన్నా అంతా చేష్టలుడిగి చూస్తున్నారు. ఇకపోతే రుణాల చెల్లింపులపై రైతుల్లో అవగాహన లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే ప్రభుత్వ విధి విధానాలు కూడా సక్రమంగా లేకపోవడంతో అన్నదాతల కు నష్టమే జరుగుతుంది.

అసలు ఏప్రిల్, మే నెలల్లో నే ఖరీఫ్ రుణాలను అందజేస్తే రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతారు. తొలకరి వర్షాలు కురియగానే సాగు సందడి మొదలవుతుంది. ఇప్పటికే నీటి వసతి ఉన్న చోట్ల విత్తనాలను విత్తుతున్నారు. ఇప్పటి వరకు సరైనా వర్షాలు లేకపోవడంతో సాగు పనులు అంతంత మాత్రంగానే ముందుకు సాగుతు న్నాయి. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. సకాలంలో బ్యాంకర్లు కొత్త రుణాలను చెల్లించక పోవడంతో రైతులకు వడ్డీ వ్యాపారులే దిక్కవుతున్నారు. ఎక్కువగా దళారులే రైతులకు రుణం అందిస్తున్నారు. కొన్నిచోట్ల 25శాతం వడ్డీ చొప్పున వసూలు చేస్తున్నారు. జిల్లాల్లో ఏటా కొన్ని కోట్ల రూపాయల వరకు దళారులు అక్రమ దందాకు ఎగబడుతున్నారు. కొత్త పంటరుణాల కోసం అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఇప్పటికే అప్పుసప్పు చేసి విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు పంట రుణాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. రుణంరాగానే అప్పు తీరుస్తామంటూ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. కొందరు రైతులైతే ఆభరణాలను తాకట్టు పెట్టి మరీ పెట్టుబడులు పెడుతున్నారు. అప్పు చేసే స్థోమత లేని చిన్న సన్నాకారు రైతులు మాత్రం రుణం వచ్చేవరకు సాగు పనుల జోలికి వెళ్లడం లేదు. చేతిలో చిల్లిగవ్వ లేక బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూస్తున్నారు. సకాలంలో రుణం చేతికి వస్తేనే సాగు పనులు ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక తెలంగాణలో అయితే ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయనే లేదు. దీంతో పంట రుణాలు చెల్లించాలా వద్ద అనే సందిగ్ధత కనిపిస్తుంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈసారి కాకపోయినా వచ్చే సీజన్ లోపైనా పంట రుణాలను మాఫీ చేసే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో దశల వారీగా రుణమాఫీ చేసిన తెలంగాణ ప్రభుత్వం ఈసారి ఏకకాలంలోనే లక్ష రూ పాయల రుణమాఫీ చేస్తామని



చెప్పిన ప్రభుత్వం బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయనే లేదు. అయితే లక్ష లోపు రుణం మాఫీ చేస్తే దాదాపుగా వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ ప్రకటనకు ముందే రుణం చెల్లిస్తే మాఫీ వర్తిస్తుందో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో రుణం చెల్లించేందుకు అన్న దాతలు ఊగిలాడు తున్నారు. ఈసారి రుణ పక్రియ మరింత ఆలస్యం కావడంతో వానకాల పంటల సాగుపై ప్రభావం పడుతుంది. దీనికి తోడు పెట్టుబడి సహాయం కూడా ఆలస్యం కావడంతో రైతుల్లో అయోమయం కనిపిస్తుంది. విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసేందుకు కొంతమంది రైతులు ప్రైవేట్ దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. రెన్యూవల్ కోసం బ్యాంకర్ల ఒత్తిళ్లు పంట రుణాల గడువు సమయం ముగిసి పోవడంతో సంబంధిత బ్యాంకర్లు అన్నదాతల పై ఒత్తిళ్లు చేస్తున్నారు. సకాలంలో పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. కనీసం వడ్డీ చెల్లించైనా రుణ సొమ్మును రెన్యూవల్ చేసుకోవాలని ఆదేశిస్తు న్నారు. కొన్ని బ్యాంకర్ల ఫీల్డ్ అసిస్టెంట్లు అయితే నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ రుణాలను చెల్లించాలని నేరుగా రైతుల ఇంటికి వెళు న్నారు. గ్రామాల్లో పలుకుబడి ఉన్న పెద్దలు, సర్పంచ్‌లతో రైతుల పై ఒత్తిళ్లు తెస్తున్నారు. రుణం తీసుకున్న రోజు నుంచి ఏడాది లోపు తక్కువ వడ్డీ వేస్తున్న ఆ తర్వాత గడువు మించితే అదనంగా వడ్డీ భారం పెరిగిపోతునే ఉంది. అయితే ప్రభుత్వం రుణమాఫీ చేసిన వడ్డీ సొమ్మును మాత్రం రైతులే చెల్లించాల్సి ఉంటుంది. యేటా రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న రైతులకు రుణభారం మరింత పెరిగి పోతునే ఉంది. ఇదిగో అదిగో అంటూ ప్రభుత్వం కాలం గడపడంతో ఎన్నికలకు ముందు ఎలాగైనా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్న ధీమాతో రైతులు సక్రమంగా రుణం చెల్లించేందుకు ముందుకు రావడం లేదు.ముందు చూపు కరువు.. వానాకాల సీజన్ ప్రారంభమై వారంరోజులు గడుస్తున్నా రుణమాఫీ పై ప్రభుత్వానికి ముందుచూపు కరువైంది. పంటరుణాల కోసం బ్యాంకులకు వెళ్తే రుణమాఫీపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో రుణాలను రెన్యూవల్ చేసేందుకు రైతులు వెనుకాడుతున్నారు. గతంలో ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారు. ఈసారి మాత్రం నిబంధనలు ఎలా ఉంటాయోనని అన్నదాతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు చేస్తారో స్పష్టత నివ్వాలని రైతులు కోరుతున్నారు. గ్రామాల వారీగా అధికారులు పరిశీలనచేస్తే రైతుల సమస్యలు తెలుస్తాయి. వ్యవసాయాన్ని పండగ చేస్తున్నామన్న పాలకులు గ్రామాల్లో పరిస్థితులను బేరీజు వేసుకుంటే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# నిరపరాదిని కాపాడిన సాక్ష్యం

మాళ్వడిలో ఉన్న కోటను చూడటానికి రోజూ అనేక మంది యాత్రికులు వస్తూ పోతూ ఉంటారు. గత రాజుల వైభవానికి అది ఒక అపురూపమైన ఉదాహరణ. అక్కడికి వచ్చిన వారికి ఆ ప్రాంత విశేషాలను వివరించడానికి అక్కడ కొంత మంది స్థానికులు గైడ్లు గా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. వారు అక్కడకి వచ్చిన మోసం చేయకుండా వారు ఎంత ఇస్తే అంత తీసుకొనే వారు .

ఒక రోజు అక్కడ ఉండే నారాయణ అనే గైడుకి ఒక మిల మిల మెరిసే రాయి ఒకటి దొరికింది.అది చూడటానికి అందంగా ఉంది. ఇదేదో పూర్వ కాలపు సంపదలా ఉందని భావించిన నారాయణ, దాన్ని అక్కడే ఉన్న పురావస్తు శాఖ అధికారికి ఇచ్చాడు. దాన్ని చూసిన ఆ అధికారి అతడిని అభినందించి, పేరును ప్రభుత్వానికి సిపారుసు చేస్తానని చెప్పి పంపించాడు.

ఓ రోజు ఉదయాన్నే కొంతమంది పోలీసులు వచ్చి నారాయణను అరెస్టు చేసి తమతో పాటు స్టేషనుకు తీసుకెళ్లారు. తాను ఏం చేశానని అడిగిన నారాయణకు వాళ్ళు కనీసం సమాదానం కూడా చెప్పలేదు. తీరా స్టేషనుకు వెళ్ళే సరికి అక్కడ అధికారులు పురావస్తు శాఖా అధికారిని విచారిస్తున్నారు.

"నీకు ఇంత విలువైన వజ్రం ఎక్కడిది? ఎందుకు దీన్ని నీతో పాటు నగల దుకాణంకు తీసుకువచ్చావు ? " అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. దానికి ఆ అధికారి" నిజంగా నాకు ఇది నా దగ్గరకు ఎలా వచ్చిందో తెలియదు. కానీ ఒకటి మాత్రం నిజం కొంతమంది ఇతర గైడ్లు మాట్లాడుకుంటుంటే విన్నాను. ఇలాంటి విలువైన వజ్రాలు చాలా నారాయణ దగ్గర ఉన్నాయని , అతను ఏమైనా వాటి విలువ తెలుసుకోవడానికి నా జీపులో వేసి ఉండొచ్చు" అంటూ నిందను నారాయణపై వేసేసాడు.

ఏం జరిగిందని నారాయణను ప్రశ్నించారు న్యాయ మూర్తి "తాను దాన్ని వారికి ఇచ్చిన మాట వాస్తవమేనని , కానీ దాన్ని ప్రభుత్వానికి చేరవేయాలని కోరానని, అంతే గానీ తనకు ఎలాంటి దురుద్దేశం లేదని "చెప్పుకొచ్చాడు నారాయణ. దీని గురించి జరిగింది ఎంత "అన్న గొంతు వినపడింది.

" ఏదైనా ఉంటే ఇక్కడికి వచ్చి నిలబడి చెప్పవచ్చు" అన్నారు నాయమూర్తి .




చెప్పినా అక్కడి వారు ఆధారాలు లేక పోవడంతో నమ్మలేని పరిస్థితి ఏర్పడింది. "మీరు చెప్పిన దానికి ఏమైనా సాక్ష్యం ఉందా అని ప్రశ్నించారు " న్యాయమూర్తి , "లేదన్నారు" నారాయణ. " ఒకవేళ ఏదైనా సాక్ష్యం ఉంటే నిరూపించుకోవాలని" తీర్పును ఒక వారం వాయిదా వేసారు. నిజాయతీగా ఉన్న తనకు ఇలాంటి పరిస్థితి ఏర్పడటంతో నారాయణ చాలా బాధపడ్డాడు.

ఇలా అనవసరంగా తాను ఇబ్బందుల్లో పడ్డానని నారాయణ చాలా బాధపడ్డాడు.వారం సునాయాసంగా గడిచిపోయింది, తిరిగి వాదనలు మొదలైనాయి. "మీరు ఆ ఉద్దేశంతోనే వజ్రాన్ని అధికారికి ఇచ్చారనడాని ఎవరైనా సాక్షం ఉన్నారా ?" అని ప్రశ్నించారు న్యాయమూర్తి. ఇంతలో "సార్ నేనొక విషయం చెప్పొచ్చా ఇంతలో జడ్జి గారికి నమస్కారం చేస్తూ వచ్చి నిలుచున్నాడు సురేష్. సురేష్ నారాయణ పక్కింటి పిల్లాడు. నారాయణ ఆ రోజు సురేష్ ను తనతో పాటు కోట చూడటానికి పిలుచుకొని వచ్చాడు. ఆ వజ్రం అధికారికి ఇవ్వడం చూసాడు కూడా. జరిగిన విషయాన్ని పుసగుచ్చినట్టు న్యాయమూర్తికి వివరించాడు సురేష్. సురేష్ చెప్పిన సాక్షం విన్న జడ్జి గారు అతన్ని అభినందిస్తూ నారాయణ మీద పడ్డ నిందను తొలగించి అధికారిని శిక్షించారు. చిన్నవాడైనా దైర్యంగా సాక్ష్యం చెప్పిన సురేష్ ను అందరూ అభినందించారు.మరుసటి పాఠశాలలో సురేష్ చేసిన విషయాన్ని అందరికీ చెప్పి ఇలాగే అందరూ వ్యవరిస్తే ధర్మాన్ని కాపాడవచ్చు అంటూ సురేష్ ను కొనియాడారు.

–సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట,8639635907

# ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యక

### వైశాఖ శుక్ల దశమి కన్యకా పరమేశ్వరి జయంతి

దుష్టులను శిక్షించి శిష్టులను రక్షించడమే జగజ్జనని కన్యక అవతారం. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, త్రైమూర్త్య దేవతలకు మూలకారణమైన భువనేశ్వరీ దేవిని "కన్యక పరమేశ్వరి" రూపమున పూజించడం సదాచార పరంపరగా కొనసాగుతున్నది. గోదావరి తీరాన గల 714 గోత్రీకులకు నిలయాలైన 18 పట్టణాలకు కేంద్రంగా, పెనుగొండ ముఖ్య పట్టణంగా, మహా సంపదలతో, వైశ్యులలో తలమానికమైన కుసుమశ్రేష్టి, కుసుంబా దేవి దంపతులకు, అనేక జన్మల ఆర్జితాలైన పుణ్యాలకు తోడు, పుత్రకామేష్టి యాగ ఫలం ఏకమై, జగజ్జనని పరమేశ్వరి దేవి వైశాఖ శుక్లపక్ష దశమి నాడు అవతరించింది. అంతకు కొన్ని నిముషాల ముందే ఒక బాలుడు జన్మించాడు. పరమేశ్వరుని పూజా ఫలమైన కుమారునికి, విరూపాక్షుడు అని "జగజ్జనని" అవతారమైనందున "పరమేశ్వరి" అని నామకరణాలు చేశారు. దేవి సర్వ ప్రాణులలో శక్తి రూపంతో వస్తున్నందున "వాసవి" అని, పర పురుషుల వైపు చూడక పరమేశ్వరుని యందే మనసు లగ్నం చేసినందున "కన్యక" అని, నామాంకిత అయినది.

ఇరువురును, కులగురువు భాస్కరాచార్యుని వద్ద వేదోక్త సంస్కారాలు, వేదాంగాలు నేర్చుకోగా, పరమేశ్వరి పండితుల చెంత, సంగీత, నాట్య, సకల కళలలో, అసమాన ప్రతిభురాలై, విదుషీమణి అయినది. యుక్త వయస్కుడైన విరూపాక్షునకు సంపన్న కుబేరుడైన అరిధి శ్రేష్ఠి కూతురు రత్నావళితో, వివాహం జరిపించారు. పరమేశ్వరి యవ్వనవతియై, విశ్వమయుడైన, మృత్యుంజయుడి యందే, మనసు లగ్నం చేసి నిరంతరం ధ్యానం చేస్తుండేది. ఇలా ఉండగా రాజ మహేంద్ర వరాన్ని పాలించే, దుష్టుడైన విష్ణువర్ధనుడు పక్క రాజ్యాలను జయించి, తిరిగి వెళుతూ, పెనుకొండ వద్ద ఉద్యానవనంలో బస చేయగా, కుసుమశ్రేష్టి తమ ప్రభువును దర్శింప కట్నకానుకలు, దాసదాసీ జనంతో వెళ్ళాడు. రాజును చూడడానికి, మహేశ్వరి... తన తల్లి కుసుంబా దేవితో వెళ్లి, ఆమె వెనుక నిల్చుంది. అపురూప సౌందర్యవతి అయిన మహేశ్వరిని, రాజు చూసి, కామవాంఛా పరవశుడై, తాను వివాహం చేసుకుంటానని, కాదంటే బలవంతంగా తీసుకు వెళతానని ప్రకటిస్తాడు. 714 గోత్రికులు సమావేశమై, ఇట్టి వివాహం వర్ణ సంకరం, వయో వ్యత్యాసముచే అనుచితం అని నిర్ణయించారు.

అయితే రాజుకు నచ్చజెప్పి పంపుతారు. కొద్ది దినాలకు, విష్ణువర్ధనుడు వివాహ ప్రయత్నం చేయగా, పరమేశ్వరిని ఇవ్వడానికి సిద్ధంగా లేమని, సమాధానం చెపుతారు. ఇది ఇది విన్న వెంటనే రాజు సందేశ హరులను, ఖైదు చేస్తాడు. వారు తప్పించుకుని వినుకొండకు చేరుతారు. కులగురువు అయిన భాస్కరాచార్యుడు, అక్షయ నామ సంవత్సర ఫాల్గుణ శుక్లపక్ష పాడ్యమినాడు, 18 పట్టణాల 714 గోత్రి కులతో, నగరేశ్వర మండపాన సమావేశపరచి, మహేశ్వరితో పాటు అగ్ని ప్రవేశం చేయ నిర్ణయించారు. కన్యక అభిప్రాయం కోరగా ఆమె, "పరంజ్యోతి" నుండి తనను ఎవరూ వేరు పరచ జాలరాని, అగ్ని ప్రవేశం ద్వారా జ్ఞాన మార్గాన పరమేశ్వరుని చేరుకుని, కైలాసవాసిని కాగలనని తేల్చి చెప్పింది. ఇది విన్న కొంతమంది ప్రాణ భయంతో పారిపోగా 102 గోత్రికులు, కన్యకతో ప్రాణ త్యాగానికి సంసిద్ధులు అవుతారు. అగ్ని ప్రవేశం సమయాన, వాసవి తన తల్లిదండ్రులు నలకూబర దంపతులని, వీరనారాయణ పుర వాసులగు, ధన గుప్త దంపతులు, కైలాస నివాసులు, నందీశ్వర దంపతులని, 102 గోత్రీకులు ప్రమధ గణాలకు చెందిన వారని, వివరించింది. శిష్యులంతా, వేద ఉపదేశ మార్గమును వీడ వలదని, వేదోక్త సంస్కారాన్ని ఆచరించాలని, గాయత్రి మంత్ర జపం ఆచరించాలని, శృతి స్మృతి నిర్దేశిత మార్గాన్ని అనుసరించాలని, ధర్మ మార్గాన్ని వీడ వలదని బోధించింది. అలా అగ్నిగుండాన ప్రవేశించి, ఆత్మార్పణం ద్వారా కోరుకున్న స్థానాన్ని పొందింది. 102 గోత్రికులు కన్యకను అనుసరించి, పుణ్యలోక ప్రాప్తి పొందారు. ఆనాటినుండి వైశ్యులు, త్రిమూర్తులకు మూలకారణమైన భువనేశ్వరిని, "కన్యకా పరమేశ్వరి" రూపాన పూజించడం సదాచారంగా, సత్ సంప్రదాయంగా మారింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# అసమాన వ్యంగ్య చిత్ర కారుడు అబూ అబ్రహాం

### జూన్ 11... అబూ అబ్రహాం జయంతి

రాజకీయ కార్టూనులు వేస్తూ, ప్రముఖ వార్తా పత్రికలలో పనిచేస్తూ, అదే వృత్తిగా ఎంచుకుని, స్వతంత్రంగా, నిర్భీతిగా పని చేసిన వ్యంగ్య చిత్రకారులు అతి కొద్దిమంది మాత్రమే ఉన్నారు. అందులో అబూ అబ్రహం ముఖ్యులు. ఒక కార్టూనులో ఒక పాత్రను ప్రవేశపెట్టి, ఆ పాత్రబొమ్మను అదేవిధంగా దశాబ్దాల పాటు వేయగల శక్తి ఉన్న అతి కొద్దిమంది కార్టూనిస్టులలో అబూ ఒకరు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రముఖ అబ్జర్వర్ పత్రికకు అబూనే మొట్ట మొదటి రాజకీయ వ్యంగ్య చిత్రకారుడు కావడం విశేషం. సామాన్యంగా ఇంట గెలిచి రచ్చ గెలవడం కాకుండా, అబూ అబ్రహం బయటి దేశాలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించి, భారత్ కు తిరిగి రావటం జరిగింది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని తన మూడవ ఏట నుండే బొమ్మలు గీయటం మొదలు పెట్టారు. చదువుకునే రోజులలో తమ గురువుల బొమ్మలు కూడా వేసే వారట.

అత్తుపురథు మాథ్యూ అబ్రహామ్ (11 జూన్ 1924 %--% 1 డిసెంబర్ 2002), అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రఖ్యాత భారతీయ వ్యంగ్య చిత్రకారుడు, పాత్రికేయుడు, రచయిత. ఆయన కలం పేరు అబూ. ఆయన హేతువాది, నాస్తికుడు. అబూ తన 40 యేళ్ల సుదీర్ఘ వృత్తి జీవితంలో అనేక జాతీయ, అంతర్జాతీయ వార్తా పత్రికలలో పనిచేశారు. "బాంబే క్రానికల్", "శంకర్స్ వీక్లీ", "బ్లిట్జ్", "ట్రిబ్యూన్", "ది అబ్జర్వర్", "ది గార్డియన్", "ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్" తదితర పత్రికలలో పని చేసి గుర్తింపు పొందారు.

అబూ కేరళ రాష్ట్రంలోని మవేలికర గ్రామంలో ఎ.ఎం.మాథ్యూ, కాంతమ్మ దంపతులకు జన్మించారు. తన మూడవ యేటి నుండే బొమ్మలు గీయడం మొదలు పెట్టారు. తిరువనంత పురం యూనివర్సిటీ కాలేజీలో ఫ్రెంచి, గణితం, ఇంగ్లీషు ఐచ్చికాంశాలుగా 1945లో డిగ్రీ పూర్తి చేశారు. ఇతడు విద్యార్థి దశలో టెన్నీస్ ఛాంపియన్‌గా ఉండేవారు. చదువు ముగిసిన వెంటనే అబూ బొంబాయి వెళ్లి "బాంబే క్రానికల్" పత్రికలోను, దాని సోదర పత్రిక "ది బాంబే సెంటినెల్"లోను జర్నలిస్ట్‌గా చేరారు. "బ్లిట్జ్", "భారత్" పత్రికలలో కార్టూన్లు గీయడం మొదలు పెట్టారు. 1951లో ప్రముఖ కార్టూనిస్ట్ కె.శంకర్ పిళ్ళై అబూను తన "శంకర్స్ వీక్లీ"లో పనిచేయ వలసిందిగా ఢిల్లీకి ఆహ్వానించారు. 1953లో లండన్‌లోని "ది స్టార్" పత్రిక సంపాదకుడు ఫ్రెడ్ జోస్ ఇతడిని లండన్‌కు రావలసినదిగా ప్రోత్సహించారు. ఆయన తన 32వ యేట లండన్‌లో అడుగు పెట్టారు. లండన్ చేరిన వెంటనే అబూ పంచ్, డైలీ స్కెచ్, ఎవెరీబడీస్ లండన్ ఒపినియన్, ఈస్టర్న్ వరల్డ్ మొదలైన పత్రికలకు అబ్రహాం అనే కలం పేరుతో కార్టూన్లు వేయడం ఆరంభించారు.1956లో ట్రిబ్యూన్ పత్రికలో ప్రచురింపబడ్డ ఇతని రెండు కార్టూన్లను చూసి ప్రపంచంలో అతి పురాతనమైన ఆదివారం వార్తాపత్రిక "ది అబ్జర్వర్" సంపాదకుడు డేవిడ్ ఏస్టర్ ఆయనకు తన పత్రికలో రాజకీయ కార్టూనిస్టుగా స్థిరమైన ఉద్యోగాన్ని ఇచ్చారు. ఆయన సలహాపై అబ్రహాం అనే కలం పేరును తన చిన్ననాటి ముద్దుపేరు "అబూ"గా మార్చుకున్నారు.

అబూ బ్రిటిష్ సంస్కృతిలో మునిగి పోయి వాడి, వేడి రాజకీయ కార్టూన్లను గీశారు. ది గార్డియన్ పత్రిక అబును "త్రికరణ శుద్ధిగా వామపక్ష భావ జాలాన్ని నమ్మి ప్రభుత్వానికి పక్కలో బల్లెంలా తయారైనాడని" అభివర్ణించింది.1962లో శాతం క్యూబాలో చేగువేరా చిత్రాన్ని గీశారు. 1966 సెప్టెంబరులో అబూ ది గార్డియన్ పత్రికలో చేరారు. ట్రిబ్యూన్ పత్రికకు వారం వారం కార్టూన్లను వేశారు. 1968లో వియత్నాం యుద్ధంపై వెలువడిన "వర్డిక్ట్ ఆఫ్ వియత్నాం" అనే కార్టూన్ల సంకలనానికి సంపాదకత్వం వహించారు. అబూ 1969లో భారత దేశానికి తిరిగి వచ్చారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో 1981 వరకు రాజకీయ కార్టూనిస్టుగా పనిచేశారు. 1970లో ఆయన తీసిన షార్ట్ ఫిలిం నో ఆర్క్ కు బ్రిటిష్ ఫిలిం ఇన్స్టిట్యూట్ ప్రత్యేక అవార్డును ఇచ్చింది. 1972–78ల మధ్య ఇతడు రాజ్యసభలో నామినేట్ సభ్యుడిగా ఉన్నారు.

1975లో భారత అత్యవసర స్థితి విధించినపుడు పత్రికా స్వేచ్ఛను రద్దు చేశారు. అబూ ఈ చర్యతో ఇందిరా గాంధీ పై ఉన్న అభిమానాన్ని కోల్పోయారు. పత్రికా రంగంలో పని చేసే వారు కొంత మంది, ఎమర్జెన్సీ రోజులలో వంగమంటే, నేలన పడి పాకారని ఒక అపప్రధ ఉన్నది. అటువంటి చెడ్డపేరు, అబూ అబ్రహంకు గాని ఆయన పని చేసిన ఇండియన్ ఎక్స్ప్రేస్సుకు గాని రాలేదు. ఆయన ధైర్యంగా ఉండి తన కార్టూన్లను తాను వేస్తూ, సెన్సార్ అధికారులకు అందకుండా, చాలా తెలివిగా కార్టూన్లు గీసి నెగ్గుకు వచ్చారు. ధైర్యం, నిబద్ధత ఉంటే ఎంతటి నియంత అయినా ఏమీ చెయ్యలేదని నిరూపించారు. 1977లో ఎమర్జెన్సీ సమయంలో ప్రచురించ లేక పోయిన రాజకీయ కార్టూన్లు, వ్యాసాలతో "గేమ్స్ ఆఫ్ ఎమర్జెన్సీ" అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఇంకా ఇతడు "అబూ ఆన్ బాంగ్లాదేశ్", "ప్రైవేట్ వ్యూ", "అరైవల్స్ అండ్ డిపార్చర్స్" అనే కార్టున్ పుస్తకాలను ప్రకటించారు. 1988లో వెలువడిన పెంగ్విన్ బుక్ ఆఫ్ ఇండియన్ కార్టూన్స్‌కు సంపాదకుడిగా ఉన్నారు.

1981 నుండి అబూ ఫ్రీలాన్సర్‌గా వివిధ వార్తా పత్రికలకు కార్టూన్లు గీయడం ప్రారంభించారు. "సాల్ట్ అండ్ పెప్పర్" అనే స్ట్రిప్ కార్టూన్ వేయ నారంభించారు. ఎంతో మందిని తన భావ యుక్తమైన కార్టూన్లతో కదిలించిన, ఈ ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు, 2002 సంవత్సరం డిసెంబరు 1 వ తేదీ మరణించారు. ఆయన మరణానికి సంతాప సూచకంగా రాజ్యసభ రెండు నిమిషాల మౌనం పాటించింది. అబూ అంత్య క్రియలను ప్రభుత్వ లాంచనాలతో ఘనంగా నిర్వహించారు.

# మరోసారి ముంచుకొస్తున్న కరోనా ముప్ప

### తాజాగా 7,584 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ

### రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా కేసుల సంఖ్య

న్యూఢిల్లీ, జూన్10 ): కరోనా మహమ్మారి మళ్లీ వచ్చేస్తోంది. తగ్గినట్లే తగ్గి చాపకింద నీరులా విస్తరిస్తోంది. జనం మాస్క్, శానిటైజర్లు, భౌతిక దూరం వంటి జాగ్రత్తలను పూర్తిగా విస్మరించారు. పబ్బులు, క్లబ్బులు, విందులు, వినోదాలు, తీర్థయాత్రలు, విహార యాత్రల్లో మునిగితేలుతున్నారు. అడ్డూ అదుపు లేని ప్రయాణాలు, ఒకే చోట



వేలాదిమంది గుమిగూడటం వంటి చర్యలతో వైరస్ మరోసారి వణికిస్తోంది. భారత్‌లో గడిచిన 24 గంటల్లో ఏడు వేలకుపైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. తాజాగా 7,584 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గడిచిన మూడు నెలల్లో ఇంత భారీగా కేసులు వెలుగు చూడటం ఇదే తొలిసారి. మహారాష్ట్రలో అత్యధికంగా 2,813 మంది కరోనా బారినపడ్డారు. గురువారం కోవిడ్‌తో 24 మంది మృత్యువాతపడ్డారు. ఒక్కరోజే 3,791 మంది కోలుకున్నారు. యాక్టివ్ కేసులు 36,267 ఉన్నాయి. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్యశాఖ కోవిడ్‌పై శుక్రవారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. దీని ప్రకారం కరోనాతో మరణించిన వారి సంఖ్య 5,24,747కు చేరింది. మొత్తం కేసుల సంఖ్య 4,31,90,282కి పెరిగింది. దేశవ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 4,26,44,092కి చేరింది. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నాయని.. అయితే ఆందోళన అవసరం లేదని అంటున్నారు తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త కరోనా కేసులు నమోదు అవుతున్నా.. ఆస్పత్రుల్లో చేరికలు లేవని, మరణాల సంఖ్య కూడా సున్నాగా ఉందని హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు చెప్పారు.

కేసుల పెరుగుదలపై ఆందోళన నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ తరఫున శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో గత వారం 355 కేసులు నమోదు అయ్యాయి. ఈ వారంలో 555 కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో సుమారు 56 శాతం కేసుల పెరుగుదల నమోదు అయ్యింది. అలాగే దేశంలో కేసుల సంఖ్య 66 శాతం పెరిగిందని డీహెచ్ వెల్లడించారు. కరోనా పూర్తిగా వెళ్లిపోలేదని, సబ్ వేరియెంట్స్ కొంత ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. వచ్చే డిసెంబర్ వరకు ఇలాగే ఉండే అవకాశం ఉంది. అయితే ఆందోళన అక్కర్లేదు. మాస్క్ ధరించాలి. జాగ్రత్తలు పాటించాలి. జ్వరం, తలనొప్పి, వాసన లేకపోతే కచ్చితంగా టెస్ట్ చేయించుకోవాలి. జాగ్రత్తలు పాటించడం మరీ మంచిది. త్వరలో ఇంటింటికి వెళ్లి వ్యాక్సినేషన్ చేపట్టబోతున్నామని చెప్పారాయన.

# ఇన్సురెన్సు తప్పనిసరి

## వాహనదారులపై భారీగా ఇన్సూరెన్స్ భారం

న్యూఢిల్లీ, జూన్10 (): ధరల మోతతో జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న కేంద్రం తాజాగా మరో భారాన్ని మోపింది. ఈ సారి వాహనదారులను టార్గెట్ చేసింది.



వాహనం ఏదైనా సరే ముందు జాగ్రత్తగా ఇన్సురెన్సు చేయించడం తప్పనిసరి చేసింది మోడీ సర్కార్. ఐతే, ఇన్సురెన్సులో అనేక కేటగిరీలు ఉన్నా తక్కువ ప్రీమియంతో అందరికీ అందుబాటులో ఉండేది థర్డ్ పార్టీ ఇన్సురెన్స్. ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సరే వాహానదారులు థర్డ్ పార్టీ ఇన్సురెన్సును క్రమం తప్పకుండా చెల్లిస్తుంటారు. ఇప్పుడీ థర్డ్ పార్టీ ఇన్సురెన్సు చెల్లింపులను పెంచింది కేంద్రం. సవరించిన ధరలు 2022 జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి.

సవరించిన థర్డ్‌పార్టీ ఇన్సురెన్సు వివరాలు ఇలా ఉన్నాయి.

-1000సీసీ ఇంజన్ సామర్థ్యం కలిగిన కార్లకు థర్డ్‌పార్టీ ఇన్సురెన్స్‌ను రూ.2,094గా నిర్ణయించారు. గతంలో 2019-20లో ఈ మొత్తం రూ.2,072గా ఉండేది

-1000 నుంచి 1500 సీసీ ఇంజన్ సామర్థ్యం కలిగిన కార్లకు రూ.3,416గా థర్డ్‌పార్టీ ఇన్సురెన్సు అమల్లోకి రానుంది. గతంలో ఇది రూ.3,221కి పరిమితమైంది.

- చిత్రంగా బడాబాబులు ఎక్కువగా ఉపయోగించే 1500 సీసీ ఆపై సామర్థ్యం కలిగిన కార్లకు థర్డ్‌పార్టీ ఇన్సెరెన్సును రూ.7,890గా సవరించింది. గతంలో ఇది మరో రూ.7,897గా ఉండేది. ఈ ఒక్క కేటగిరీలోనే రూ.7 ప్రీమియం తగ్గింది.

ఇక ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే 150 నుంచి 350 సీసీ వరకు థర్డ్‌పార్టీ ప్రీమియం రూ. 1,366గా నిర్ణయించారు. 350 సీసీ ఉన్న బైకులకు ఈ మొత్తం రూ.2,804గా ఉంది.

-ఎలక్ట్రిక్ కార్లకు సంబంధించి 30 కిలోవాట్స్ సామర్థ్యం ఉంటే థర్డ్‌పార్టీ ఇన్సురెన్సు రూ.1,780గా నిర్ణయించారు. 30 నుంచి 65 కిలోవాట్స్ మధ్యన అయితే రూ.2,904గా ఉంది.

- కమర్షియల్ గూడ్స్ క్యారియర్లకు (12,000 కేజీల నుంచి 20,000 కేజీలు) సంబంధించి థర్డ్‌పార్టీ ప్రీమియంని రూ.35,313లకు పెంచారు. గతంలో ఇది రూ.33,414గా ఉండేది. ఇక 40 వేల కేజీలు దాటిన కమర్షియల్ వెహికల్స్‌కి రూ.44,242గా ప్రీమియం ఉంది.

గతంలో వాహనాల ఇన్సురెన్సులు విధివిధానాలను ఇన్సురెన్సు రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఐఏ) ఆధీనంలో ఉండేది. కాగా ఈసారి ఈ బాధ్యతలు కేంద్రం తీసుకుంది. ఈ మేరకు తొలిసారిగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ థర్డ్ పార్టీ ఇన్సురెన్సుల సవరణ బాధ్యతలు తీసుకుంది.

# పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌కు తీవ్ర అస్వస్థత

న్యూఢిల్లీ, జూన్10():పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయంపై ఆయన చనిపోయారంటూ పాకిస్తాన్ మీడియా బ్రేకింగ్ కథనాలను విడుదల చేసింది. దీంతో అంతర్జాతీయ మీడియా ఒక్కసారిగా అలర్ట్ అయ్యింది. పర్వేజ్ ముషారఫ్ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 1999 అక్టోబర్‌లో సైనిక తిరుగుబాటు ద్వారా జనరల్ పర్వేజ్ ముషారఫ్ పాకిస్తాన్ అధికారాన్ని చేజిక్కించుకున్నారు. పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ తీవ్ర అనారోగ్య సమస్యలతో దుబాయ్‌లోని ఓ ఆసుపత్రిలో చేరారు. వైద్య చికిత్స నిమిత్తం ఆయన 2016 నుంచి దుబాయ్‌లో ఉంటున్నారు. అప్పటి నుంచి అతను తన స్వదేశమైన పాకిస్థాన్‌కు తిరిగి రాలేదు. పాకిస్థాన్‌లో పర్వేజ్ ముషారఫ్‌పై దేశద్రోహం కేసు కూడా నమోదైంది. విచారణను స్వదేశానికి రప్పించాలని కోర్టు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. పాకిస్థాన్ మిలిటరీ జనరల్ పర్వేజ్ ముషారఫ్ తర్వాత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. పాకిస్థాన్ చరిత్రలో తొలిసారిగా సైనిక పాలన తీసుకొచ్చింది ఎవరు. ఆ తర్వాత అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వారిపై అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారం నుంచి



తప్పుకున్న తర్వాత పాకిస్థాన్‌ను వదిలి దుబాయ్‌లో స్థిరపడ్డారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో దుబాయ్‌లోని ఓ ఆసుపత్రిలో చేరారు. అమిలోడోసిస్ రియాక్షన్‌తో ముష్రరఫ్ బాధపడుతున్నారని డాక్టర్లు తెలిపారు. ఈ అరుదైన వ్యాధి కారణంగా ముష్రరఫ్ తన కాళ్ల మీద తాను నిలబడలేకపోతున్నరని,నడవలేకపోతున్నారని తెలిపారు. ముషార్రఫ్ అమిలోడోసిస్ వ్యాధితో భాధపడుతున్నట్లు గతేడాది అక్టోబర్ లో %ఆ్రామీ% ఓవర్సీస్ ప్రెసిడెంట్ అఫ్జల్ సిద్ధిఖీ తెలిపారు. ఈ వ్యాధి కారణంగా ముషార్రఫ్ నాడీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. ఇదే వ్యాధి కోసం లండన్‌లో ఆయన ట్రీట్‌మెంట్ తీసుకున్నట్లు తెలిపారు. నవంబర్-3,2007లో పాక్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో రాజ్యాంగాన్ని రద్దు చేసినందుకు గాను మార్చి-31,2014న ముషార్రఫ్ పై రాజద్రోహం కేసు నమోదైంది. దీంతో మెడికల్ ట్రీట్మెంట్ కోసమంటూ 2016 మార్చిలో పాక్ విడిచి దుబాయ్ వెళ్లిన ఆయన తిరిగి పాక్ వెళ్లలేదు.

# 2 దశాబ్దాల్లో వేగంగా అభివృద్ధి

నవ్‌సారి, జూన్10(): రూ. 3,050 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నవ్‌సారిలో జరిగిన 'గుజరాత్



గౌరవ్ అభియాన్'లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసినందుకు గర్వంగా ఉందని.. గుజరాత్ ప్రజలతోనే తనకు దేశానికి సేవ చేసే భాగ్యం కలిగిందని మోడీ పేర్కొన్నారు. ఇన్నేళ్ల కాలంలో గిరిజన ప్రాంతంలో ఇలాంటి పెద్ద కార్యక్రమం ఎప్పుడూ జరగలేదంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. అదివాసీ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టినట్లు మోడీ వివరించారు. గుజరాత్‌లో గత రెండు దశాబ్దాల్లో వేగంగా అభివృద్ధి జరిగిందని.. ఇది దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అందరి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని తెలిపారు. రూ. 3,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసే అవకాశం లభించడం గర్వకారణమని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ సూరత్, తాపి, నవ్‌సారి, వల్సాద్‌తో సహా దక్షిణ గుజరాత్‌లోని కోట్లాది మంది ప్రజల జీవితాన్ని సులభతరం చేస్తాయన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యుత్, నీరు, రోడ్లు, వైద్యం, విద్య ఇలా అన్ని రకాల సంక్షేమ ప్రాజెక్టులు ఉపాధి అవకాశాలను పెంచుతాయని పేర్కొన్నారు. బీజేపీ సర్కార్ 8ఏళ్ల పాలనను ప్రస్తావిస్తూ.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ నినాదంతో తమ ప్రభుత్వం పేదల సంక్షేమం, కనీస సౌకర్యాలు కల్పించడంపై అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని మోదీ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అభివృద్ధిపై ఎవరూ దృష్టిసారించలేదంటూ ప్రధాని విమర్శలు గుప్పించారు. విమర్శించారు.

# భవిష్యత్ తరాలకోసం 'దక్కని' గొర్రెల పెంపకం

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట ,జూన్10 ): అధిక రోగనిరోధక శక్తి కలిగి ఉండటంతో పాటు రుచికరమైన, అధిక పోషక విలువలు కలిగిన దక్కని గొర్రెలను అధిక సంఖ్యలో పెంచి భవిష్యత్ తరాలకు అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు



అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి క్లస్టర్ రైతు వేదికలో గొర్రెలకు నట్టల నివారణ మాత్రలు వేసి.. దక్కని జాతి గొర్రెల అభివృద్ధి పథకం లబ్దిదారులు, క్షేత్ర సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..జిల్లా ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన దక్కని గొర్రెల మాంసాన్ని అందించేందుకు సిద్దిపేట పట్టణంలోని నాన్‌వెజ్ మార్కెట్లో రెండు స్టాళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. మిట్టపల్లి గ్రామానికి చెందిన గొల్ల, కురుమలు దక్కని గొర్రెల మాంసాన్ని విక్రయించాలన్నారు. గొర్రెలు ఆరోగ్యంగా పెరిగేందుకు నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తున్నామన్నారు.

జిల్లాలో 51 బృందాల ద్వారా 8 లక్షల 94 వేల గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తామన్నారు. ఎకరానికి లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల ఆదాయం ఆర్జించే పామాయిల్ సాగును రైతులు చేపట్టాలని ఆయన సూచించారు. మిట్టపల్లి గ్రామానికి 10 కిలోమీటర్ల దూరంలోనే నర్మెటలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఉందన్నారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్స్‌ను అందజేస్తాం. ఉచితంగా పామాయిల్ మొక్కలను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి అధిక దిగుబడి పొందేందుకు రైతులు ముందుగా పచ్చిరొట్టను పండించాలన్నారు. అలాగే పంట మార్పిడి చేయాలి. పట్టు పురుగుల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ బాలరాజు, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 3 నెలలపాటు సెల్ ఫోను పక్కనపెట్టి పూర్తి ఏకాగ్రతతో

# పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

అందించిన విశ్వాసంతో కోరుట్ల ప్రాంతాన్ని పెట్టుబడులకు ఎంచుకున్నందుకు కంపెనీల ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నీళ్లు , నిధులు, నియామకాల ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నడిచిందని, నీళ్ల రంగంలో నూతన తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచంలో అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ఏ రికార్డు సమయంలో పూర్తిచేశామని మంత్రి అన్నారు. 82 మీటర్ల ఎత్తునుంచి



600 మీటర్ల ఎత్తయిన ప్రాంతానికి 165 టీఎంసీల నీటి లిఫ్ట్ చేసి పంటకు 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు.

15 ఆగస్టు 2022 నాటికి రాష్ట్రంలో కోటి ఇండ్లకు మిషన్ భగీరథ కింద త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేశామని మంత్రి అన్నారు. కోరుట్ల ప్రాంతంలో వరద కాలువ సంవత్సరంలో 300 రోజులకు పైగా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మించిన బ్రిటిష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ ను ప్రతి సంవత్సరం స్మరిస్తామని, ఒక రోజు దేశం మొత్తం సీఎం కేసీఆర్ నీటి రంగంలో చేసిన కృషి ప్రశంసిస్తుందని మంత్రి అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 29 లక్షల మందికి 200 పెన్షన్ అందించే వారిని, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మందికి 2016/- పెన్షన్ అందిస్తున్నామని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద



ఆడపిల్ల పెళ్ళి రూ.1,00,116/-, రూ.7300/- కోట్లతో మన ఊరు మన బడి, రూ.18000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, విదేశీ విద్య అభ్యసించే వారికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి కేటిఆర్ అన్నారు. భౌగోళికంగా 11వ స్థానం, జనాభా ప్రకారం 12వ స్థానంలో ఉన్న తెలంగాణ, ఆర్థికంగా దేశంలో 4వ స్థానంలో నిలిచిందని ఆర్బీఐ ప్రకటించిందని మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలన దక్షత కు నిదర్శనంగా ఐటి ఎగుమతులు 57000 కోట్ల నుంచి 1.83 లక్షల కోట్లు, దాదాపు 300% పెరిగాయని, టీఎస్ ఐపాస్ కింద దాదాపు 2.32 లక్షల కోట్ల పెట్టుబడితో 19000 పరిశ్రమల ఏర్పాటు అవుతున్నాయని, వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు.

నూతన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం 1.31 లక్షల ఉద్యోగాలు ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో నియమించిందని, మరో 90 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల ను ప్రభుత్వం విడుదల చేస్తుందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఖాళీలు స్థానిక యువతకు దక్కే విధంగా సీఎం కేసీఆర్ 95% రిజర్వేషన్లు కల్పిస్తూ నూతన జోనల్ విధానం ఆమోదింపజేసారని మంత్రి అన్నారు. జగిత్యాల జిల్లాలో యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు చర్యలు చేసుకుంటున్నామని, 350 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని, వీరికి 3 నెలల పాటు ఉచిత శిక్షణ అందజేస్తామని అన్నారు.

విద్యార్థులు 3 నెలల పాటు సెల్ ఫోన్లు పక్కనపెట్టి పూర్తి ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు. పెద్దపల్లి జిల్లా కు చెందిన యువకునికి 8 రకాల ఉద్యోగాలు వచ్చాయని , ఎంపిక చేసుకునే ఛాయిస్ అతని వద్ద ఉందని, అలా తయారు కావాలని మంత్రి అన్నారు. యువత విజయం తో పాటు పరాజయాన్ని సైతం ధైర్యంగా ఎదుర్కొనే విశ్వాసం పెంచుకోవాలని, వినూత్న ఆలోచనలు కలిగిన యువ ఔత్సాహితీవేత్తలను ప్రోత్సహించేందుకు టీ హబ్, వీ-హబ్ ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు.

మన ప్రాంతంలో చాలామంది అరబ్ దేశాలలో పని చేస్తున్నారని, వారికి అవసరమైన పని తెలంగాణ ప్రాంతంలో అందుబాటులో ఉందని మంత్రి అన్నారు. అబద్దం గారు చేసే పని చిన్నది కాదని మంత్రి అన్నారు. యువత స్కిల్, అప్ స్కిల్, రి స్కిల్ సూత్రాన్ని పాటించి తమ కెరీర్లో విజయం సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితులలో మనకు ఉన్న నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని మంత్రి సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పోటీ పడుతున్న సమయంలో మన ప్రాంతానికి పెద్ద పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాను మంత్రి కేటీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### మంత్రి కేటీఆర్ చొరవతోనే పరిశ్రమ స్థాపన

మెట్ పల్లి మండలంలో రూ.1040 కోట్ల పెట్టుబడితో 2000 మందికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న ఇత్తనాల్ తయారీ పెట్టుబడి రావడానికి ముఖ్య కారణం మంత్రి కేటీఆర్ చొరవ మాత్రమేనని భూమి బయోకెమికల్ ప్రతినిధి డాక్టర్ నాగ వర్ధన్ పేర్కొన్నారు. తమ పరిశ్రమ ద్వారా యువతతో పాటు 2 లక్షల ఎకరాల వరి సాగుచేసే రైతులకు సైతం లాభం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో సంపూర్ణ సహకారం అందజేసిన మంత్రి కేటీఆర్, స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భూవి బయో కెమికల్స్, దాత్రి బయో కెమికల్స్, వివి5 ఐటీ సంస్థల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి , పరిశ్రమల శాఖ కమిషనర్ కృష్ణ భాస్కర్, జెడ్పీ చైర్మన్ శ్రీమతి దావా వసంత , జిల్లా కలెక్టర్ జి.రవి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, జగిత్యాల ఎస్ పి సింధు శర్మ, ఆర్డిఓ వినోద్ కుమార్, మున్సిపల్ ఛైర్పెర్సన్లు , సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం పర్యటనకు మంత్రి కేటీఆర్

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

## భారీగా ఏర్పాట్లు చేస్తున్న టీఆర్ఎస్ శ్రేణులు

ఖమ్మం,జూన్10 : ఖమ్మం జిల్లాలో మంత్రి కెటిఆర్ శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి జిల్లా పర్యటన అధికారికంగా ఖరారైంది. ఆయన శనివారం పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.



శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుడతారు. రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి ఖమ్మం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి రూ.86కోట్లకుపైగా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 8గంటలకు మంత్రులు కేటీఆర్, పువ్వాడతో పాటు పలులురు నేతలు, ప్రజాప్రతినిధులు హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకుని ఖమ్మం మమతా ఆసుపత్రి గ్రౌండ్‌కు చేరుకుంటారు. అనంతరం లకారం ట్యాంక్‌బండ్‌పై సస్పెన్షన్ కేబుల్ బ్రిడ్జి, మ్యూజికల్ లైటింగ్, రఘునాథపాలెంలో సుడా ఆధ్వర్యంలో నిర్మించిన బృహత ప్లలెప్రకృతివనం, ఖమ్మం టేకులపల్లిలో కేసీఆర్ టవర్స్‌లో నిర్మించిన 240 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, తెలంగాణ క్రీడాప్రాంగణాన్ని పాా్రరంభిస్తారు. ఆతర్వాత 10:45గంటలకు సర్దార్‌పటేల్‌స్టేడియంలో జరిగే పట్టణ ప్రగతి బహిరంగసభలో పాల్గొంటారు. అనంతరం పాతమునిసిపల్‌భవనలో సిటీలైబ్రరీని, ప్రభుత్వాసుపత్రి వద్ద అధునాతనంగా నిర్మించిన ఫుట్‌పాత్‌ప్రాజెక్టు, గట్టయ్య సెంటర్‌లోని కొత్త కార్పొరేషన్ భవనం, దానవాయిగూడెంలో మానవవ్యర్థాల శుద్ధి కర్మాగారాన్ని, ప్రకా?షనగర్‌లో వైకుంఠధామాన్ని ప్రారంభిస్తారు. అక్కడే మురికినీటిశుద్ధి కర్మాగారానికి శంకుస్థాపన చేస్తారు. ఆతర్వాత ధంసలాపురంలో కార్పొరేషన నర్సరీని ప్రారంభిస్తారు. అనంతరం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో భోజనం చేసి 3గంటలకు హైదరాబాద్ తిరుగు పయనమవుతారు. మంత్రి కేటీఆర్ పర్యటన అధికారికంగా ఖరారవడంతో ఇటు గులాబీ శ్రేణులు, అటు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సర్దార్‌పటేల్‌స్టేడియంలో బహిరంగసభ ద్వారా రాబోయే ఎన్నికలకు సిద్ధమన్న సంకేతాలు పంపనున్నారు. బహిరంగసభ జయప్రదం చేసేందుకు జనసమీకరణపై దృష్టిసారించారు. కేటీఆర్ రాక సందర్భంగా ఇల్లెందుక్రాస్‌రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, మమతా సర్కిల్‌తోపాటు ఖమ్మం నగరంలో పలుచోట్ల గులాబీతోరణాలతో అలంకరించారు. ప్లెక్సీలు, స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. అయితే గతంలో రెండుసార్లు కేటీఆర్ పర్యటన ఖరారై వాయిదా పడడంతో ఈ సారి కచ్చితంగా పర్యటన జరుగుతుందని, ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు టీఆర్ఎస్ నాయకులు కృషిచేస్తున్నారు. ఖమ్మంనగర, రఘునాథపాలెం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పర్యటన, బహిరంగసభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### ఆగని వర్గపోరు?

మొదటి నుంచి వామపక్షాల ప్రాబల్యం ఉన్న ఈ జిల్లాలో ఇప్పటికీ కాంగ్రెస్‌కు స్థిరమైన ఓటు బ్యాంకు ఉంది. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమాలు జరిగినా.. స్వరాష్ట్రం సాధించాక జరిగిన రెండు ఎన్నికల్లోనూ తెరాసకు కేవలం ఒకే ఒక్క సీటును మాత్రమే కట్టబెట్టడం ద్వారా ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలు తమ విలక్షణతను పదేపదే చాటుకుంటూనే ఉన్నారు. చూస్తే అంతా గులాబిమయం అన్నట్టుగా ఉన్నా.. లోలోపల నిగూఢంగా ఉన్న వర్గపోరు రీత్యా ఫలితాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్న పరిస్థితి. ఇలాంటి స్థితి గత కొన్నేళ్లుగా పార్టీ అధినేతకు, యువనేతకు రుచించడం లేదు. ఈ పరిస్థితిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నా అది కాయకల్ప చికిత్సగానే ఉంటుంది తప్పించి, పూర్తిస్థాయి ఫలితాలను ఇవ్వడంలేదనే చెప్పాలి. నోట్లో నవ్వులు.. కడుపులో కత్తులు పెట్టుకుని తిరుగుతున్న తెరాస నేతల తీరువల్ల పార్టీకి జరుగుతున్న నష్టాన్ని నివారించాలని పలుమార్లు చేసిన ప్రయత్నాలు బెడిసికొడుతునే ఉన్నాయి. ప్రపంచవేదికల పైన అందరి నోటా శెబాష్ అనిపించుకున్న కేటీఆర్‌కు ఇప్పుడు ఖమ్మం ఇంట నేతల పంచాయతీని తీర్చడం ఓ సవాల్‌గా మారింది. ఇంటిని గెలిచి.. రచ్చ గెలవాలన్న సామెతలా.. ఇప్పుడు రచ్చ గెలిచిన కేటీఆర్.. ఖమ్మం ఇంట ఉన్న నేతల విబేధాలను ఎలా పరిష్కరిస్తారోనన్న ఉత్సుకతతో అందరూ ఎదురుచూస్తున్నారు. నిజానికి కేటీఆర్ మంత్రి అజయ్‌కుమార్‌లు సన్నిహితులుగా పేరుంది. అదే సమయంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనూ కేటీఆర్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇంకా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును 'అంకుల్' అని పిలిచేంత దగ్గరిగా ఉంటున్నారు. ఇక ఎంపీ నామా నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లాలోని మరో ప్రాబల్యనేత, మాజీ పార్లమెంటరీ కార్యదర్శి జలగం వెంకటరావుతోనూ సాన్నిహిత్యం ఉన్నదే. ఇంకా కొత్తగా రాజ్యసభ సభ్యులుగా ఎలివేట్ అయిన వద్దిరాజు రవిచంద్ర అలియాస్ గాయత్రి రవి, హెటెరో పార్థసారథిరెడ్డి, ఈ మధ్యనే స్థానిక సంస్థల తరపున ఎమ్మెల్సీగా ఎన్నికై, ఆనక పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా జాక్‌పాట్ కొట్టిన తాతా మధు సహా నేతలెందరో.. ఒక్కొక్కరిదీ ఒక్కో బ్యాక్ గ్రౌండ్. అందరూ కేటీఆర్‌కు దగ్గరే. వీరిలో ఏ ఒకరిద్దరో తప్పించి పార్టీలో ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరు శ్రేణులకు ఇబ్బందిగా మారింది. ఈ మధ్యకాలంలో కొందరు నేతల స్వరాలు మారుతున్నట్టు కూడా వార్తలొస్తున్నాయి. ఉన్న స్థానాలు కొన్నే అయినా.. అందరు నేతలు ఎవరికి వారే తాము పోటీ చేసి తీరుతామంటూ బహిరంగంగానే ప్రకటిస్తున్న తీరు పార్టీలోనూ, బయటా గందరగోళానికి తావిచ్చినట్లయివుతోంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంకటరావు, ఇంకా పలువురు ప్రజల్లో తిరుగుతూనే ఉన్నారు. మరి వీరందరినీ పార్టీ అధినేత కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఎలా సర్దుబాటు చేస్తారు..? ఎలా దారికి తెచ్చుకుంటారన్నది కాలం చెప్పాల్సిన సమాధానం. అప్పటిదాకా అగ్రనేతల పర్యటనలు, కార్యక్రమాల్లో ఇలాంటి అంతరాయాలు, సాగతీతలు కామన్ అంటున్నాయి తెరాస శ్రేణులు.

## మన ఊరు మన అంగన్ వాడి బడిబాట




అక్కన్నపేట్ జూన్ 10 (ప్రజామంటలు): సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో హ్యాపీ ప్లే స్కూల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హుస్నాబాద్ వారు మన ఊరు మన అంగన్ వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని నినాదంతో వాడవాడ, ఇంటింటా తిరుగుతూ పిల్లలను పాఠశాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ కార్యదర్శి, మరియు ఆశ వర్కర్లు, ఆయాలు, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జేఎస్ఆర్



చిగురుమామిడి జూన్ 10 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సందవెన సంధ్య నగేష్ దంపతుల కుమార్తె రియాన్షి పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన హుస్నాబాద్ నియోజకవర్గ స్థానికులు వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్). ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అందే స్వామీ, రైతు సంఘం నాయకులు కంతాల శ్రీనివాస్, రెడ్డి లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, రాజిరెడ్డి, గట్టు ఎల్లయ్య, జర్నలిస్ట్ లు గుడికందుల దాసు, సొన్నాయిల భరత్ నాయకులు మరియు జేఎస్ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కి స్వాగతం పలికిన సర్పంచ్ రమేష్



తిమ్మాపూర్ జూన్ 10 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంగారిక టౌన్ షిప్, ప్రి-బిడ్ సమావేశానికి విచ్చేసిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన సర్పంచ్ రావుల రమేష్. ఆయనతో పాటు ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి కొత్త తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు వున్నారు.

## ట్రాక్టర్ ను ఢీ కొట్టిన కారు, ఒకరికి తీవ్ర గాయాలు

**- మానవత్వంతో పోలీసు వాహనంలో తరలించిన ఎస్.ఐ. వివేక్**





అక్కన్నపేట్ జూన్ 10 (ప్రజామంటలు): అక్కన్నపేట మండలంలోని అంతకపేట గ్రామ శివారులోని మిల్లు వద్ద ట్రాక్టర్ ను వెనక నుండి కారు ఢీకొంది. దీంతో కారులో ఉన్న కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం జాగీరు పల్లె గ్రామానికి చెందిన గుడిశె శశాంక్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తిని హాస్పిటల్ తీసుకెళ్లేందుకు ఎవరూ లేకపోవడంతో విషయం తెలుసుకున్న అక్కన్నపేట ఎస్.ఐ. తాండ్ర వివేక్ సంఘటన స్థలానికి వెళ్లి శశాంక్ ను పోలీసు వాహనంలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్.ఐ. మానవత్వంతో గాయాలైన వ్యక్తిని ఆసుపత్రి తరలించి చికిత్స అందించడం పై పలువురు పోలీసుల తీరును అభినందిస్తున్నారు.

## కరాటే మాస్టర్ కొయ్యడ రవిని అభినందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



జనగామ జూన్ 10 (ప్రజామంటలు): జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా అధ్వర్యంలో కరాటే మాస్టర్ కొయ్యడ రవి జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో నిర్వహిస్తున్న కరాటే శిక్షణ శిబిరాలను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కొయ్యడ రవిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య,టి.ఆర్.ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తాళ్ల సురేష్ రెడ్డి, డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, కౌన్సిలర్ వాంకుడోతు అనిత, కౌన్సిలర్ మారబోయిన పాండు, మల్లిగారి రాజు, పానుగంటి ప్రవీణ్, వాకర్ ప్రెసిడెంట్ నారోజు రామేశ్వర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అరటి పండ్లు, డ్రెస్సులు అందించారు.

## కవి, గాయకులు నక్క సురేష్ జన్మదినం, అన్నదానం

జనగామ జూన్ 10 (ప్రజామంటలు): కవి, గాయకులు నక్క సురేష్ జన్మదినం సందర్భంగా జనగామ అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వర్ధన్ ఆశ్రమంలో బాలికలకు నోట్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్, అన్నదానం చేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మనీ అమ్మ ఫౌండేషన్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ నక్క సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవి గాయకుడు నక్క సురేష్ మాట్లాడుతూ.... జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అన్నదాన కార్యక్రమాలతో భారతదేశంలో ఆకలి చావుల నియంత్రణకి అలుపెరగని ప్రయాణం చేస్తున్నారని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానాల్లో అట్టడుగు స్థాయిలో ప్రజలను చైతన్యం చేస్తూ భావి తరాలకు బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దే ప్రయత్నం నేటి యువత చైతన్యంతో బాగా చదువుకుని, చదువుని ఆయుధంగా చేసుకుని



బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, నవ భారత నిర్మాణంలో యువత కీలక భూమిక పోషించాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంకే రవీందర్, కొత్త స్వామిదస్, నక్క త్రునీష్, నమిలే శంకర్, మదన్మోహన్, కుమార్, చందు, అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు సల్ల మహేష్, అంబాల శివనాథ్ గౌడ్, వెంపటి అజయ్, బింగి నరసింహులు, లఖన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ 8 సంవత్సరాల సుపరిపాలన

# ఇంటింటికి కరపత్రాలు అందజేత




తరిగొప్పుల జూన్ 10 (ప్రజామంటలు): మండల కేంద్రంలోని బీజేపీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 8 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరణ చేసి ఇంటింటికి కరపత్రాలు అందజేయడం జరిగింది. ఎనిమిది సంవత్సరాల, సేవ, సుపరి పాలన, గరీబ్ కళ్యాణ్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ గారి ఎనిమిది సంవత్సరాల సుపరిపాలన గురించి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోడీ 8 ఏళ్లలో సుపరిపాల అవినీతి రహిత పరిపాలన అందించినారని తెలిపారు. ఈ కాలంలో ప్రధాని సాధించినటువంటి విజయాలు సాహసోపేత నిర్ణయాలు పేద ప్రజలకు చేసిన సేవ, ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తెలియ జెప్పే కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఈ రోజు తరిగొప్పుల మండలంలో కరపత్రాలను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరపత్రాల ఆవిష్కరణ ఇన్చార్జ్ బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు గౌడ్, మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్, యువ మోర్చా మండల అధ్యక్షులు జంగా వీర కుమార్ యాదవ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎర్రబెల్లి బాలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కలకుంట్ల రాజేందర్, అంకం నాగభూషణం, గొలుసుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నిడిగొండలో కొత్త శాసనం

**- చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి**

జనగామ జూన్ 10 (ప్రజామంటలు): జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలంలోని నిడిగొండలో గ్రామంలో నృసింహా స్వామి ఆలయ పునః ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ క్రమంలో గ్రామంలోని పెద్ద గుట్టపై కొత్త శాసనం వెలుగులోకి తెచ్చారు. స్థానిక పోచమ్మ గుడి పైభాగంలో గంటు చిత్రంగా గుట్టపైన సుమారుగా 50 మీటర్ల ఎత్తులో శిలకు పది అడుగుల ఎత్తైన భక్తాంజనేయుని చిత్రం ఉంది. పక్కన తెలుగు లిపిలో రాసిన శాసనము ఉంది. శాసన వివరాలు కేంద్ర పురావస్తు శాఖ శాసన పరిష్కర్త మునిరత్నం కి పరిశోధకుడు అందజేశారు. త్వరలో పూర్తి వివరాలు తెలియనున్నాయి. సుమారుగా 14 వ శతాబ్దానికి చెందినదిగా పరిశోధకుడు భావిస్తున్నారు. నిడిగొండ కాకతీయుల సామంత ప్రభువైన కుందమాంబ భర్త, నతవాడి రుద్రుడు రాజధానిగాచేసుకొని పాలించడంతో గ్రామంలో ఎక్కడ తవ్వినా పురావస్తు ఆధారాలు బయటపడతాయి. అధికారులు గ్రామంపై పరిశోధన చెస్తే విలువైన చరిత్ర బయటపడుతుంది. ఈ పరిశోధనల్లో కుసుమ జనార్దన్, కుసుమ రామచంద్రం, సందీప్





అరవింద్ తోడ్పడారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్టాపన జరిగిన రోజున హనుమాన్ వెలుగు చూడటంతో యెలపాటి గోపాల్ రెడ్డి, గంగిడి నరసింహరెడ్డి, రాం రెడ్డి, మొదలైన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## జనగామ ప్రజలకు, మహిళలకు నీటి కష్టాలు ఎప్పుడు తిరుతాయో?

జనగామ జూన్ 10 (ప్రజామంటలు): తలాపుకు సముద్రం పెట్టుకుని చేప దూప కెడ్చినట్లుగా ఉంది. పట్టణానికి కూత వేటు దూరంలో చీటాకొడూర్ రిజర్వాయర్ ఉన్నప్పటికి జనగామ పట్టణం ప్రజలకు నీటి కష్టాలు తీరడం లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 సంవత్సరాలు అవుతుంది. ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా బిగించి 4 సంవత్సరాలు పూర్తి కావోస్తుంది. జిల్లా కేంద్రం ఇక్కడే కలెక్టర్, ఎం.ఎల్.ఎ. ఉన్నప్పటికీ మంచినీటికి, త్రాగునీటికి కష్టాలు తప్పడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ వచ్చిన రోజు నుండి త్రాగునీటికి వాటర్ ప్లాంట్ ముందు లైన్ కట్టాల్సి వస్తుంది. మిషన్ భగీరథ పని చేయదు,ఇంటికి నీరు రాదు,రోడెక్కి నీటియుద్ధం చేస్తేనే ఇంటికి నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది.ఇంటికి నీరొచ్చినా తాగాలంటే తాగలేని పరిస్థితి నెలకొంది.జనగామ మహిళలకి నీటి కష్టాలు ఎప్పుడు తిరుతాయో? ఎవరు పట్టించుకుంటారో.. ఎవరిని కాలవాలో తెలియదు, ఎన్ని పోరాటాలు చేయాలో ఎన్ని రోజులు రోడ్డెక్కాలో నాయకులే చెప్పాలని సేవ్ జనగామ



పక్షాన మరో పోరాటానికి చేస్తామని కేంద్ర కమిటీ సభ్యులు మంగళంపల్లి రాజు హెచ్చరించారు. జనగామ జిల్లా కేంద్రంలో నీటి సరఫరా సక్రమంగా అమలు చేయాలని ఈ దిశగా పాలకులు చొరవ చూపాలని రాజు కోరారు.

## యువసేన నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన వోరగంటి

మానకొండూర్ జూన్ 10 (ప్రజామంటలు): ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన వోరగంటి యువసేన నాయకుడు సొల్లు సాయిరామ్ తల్లి సొల్లు లక్ష్మీ మరణించగా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ స్వయంగా అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపడమే కాకుండా వారికి అండగా ఉంటానని తెలుపగా వోరగంటి యువసేన నాయకుల ద్వారా 10,000 ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు సాయిరామ్ కుటుంబ సభ్యులకు పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి మల్లేశం కనకయ్య దాసు



నాగరాజు ప్రశాంత్, ప్రకాష్, నవీన్, వంశీ, శివ, సాయిరాం, కరుణాకర్, మండల వోరగంటి యువసేన నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




కరీంనగర్ పట్టణం 36 వ డివిజన్ మంకమ్మతోటలో 8 వ రోజు పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ సునిల్ రావు, స్థానిక కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ తో కలిసి డివిజన్ ర్యాలీ చేస్తూ ఇంటింటికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త వేరు, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ పై ప్రజలకు అవగాహన



చిగురుమామిడి మండలం ఇందుర్తి లో బీజేపీ నాయకుడు గట్టు ఎల్లయ్య పుట్టిన రోజు కేక్ కట్ చేసి నిర్వహించారు. పాల్గొన్న మానకొండూరు బీజేపీ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, పొన్నం శ్రీను, జిల్లా నాయకుడు చెప్యాల మురళి గౌడ్, పోలోజు సంతోష్, పెదొటి రఘు, కూన సంతోష్, శ్రీమూర్తి సతీష్, సందవెని మహేష్, హరీష్, బీజేపీ నాయకులు తదితరులు

## అరెస్టులకు నిరసనగా కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం



కోరుట్ల జూన్ టౌన్ 10 (ప్రజామంటలు): మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నేతలు మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఏంఏ నయీమ్ ఏలేటి మహిపాల్ రెడ్డి పన్నాల అంజిరెడ్డి లను అక్రమంగా అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు మంత్రి కెటిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. తెలంగాణలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతోందని అన్నారు. ఈ నిరసనలో పట్టణ ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు అరెస్ట్



ధర్మపురి జూన్ 10 (ప్రజామంటలు): కేటీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీకి సంబంధించిన కార్యకర్తలను అక్రమ అరెస్ట్ చేయడాన్నితీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్. మండల అధ్యక్షులు సంగేపు గంగారాం, పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవన్, పట్టణ యువమోర్చ అద్యక్షులు గాజు భాస్కర్ లు ఉన్నారు.

## మోడి పాలనపై బిజెపి ప్రచారం



జనగామ జూన్ 10 (ప్రజామంటలు): ప్రధాని మోడీ పరిపాలనలో సంక్షేమ పథకాలు గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తూ టిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ జనగామ పట్టణంలోని 22 వ వార్డు 248, 249 బూతు నెంబర్ లో బీజేపీ కరపత్రం ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు పవన్ శర్మ ఆధ్వర్యంలో జరగగా బిజెపి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, బిజెపి జిల్లా నాయకులు చంద్రయ్య, బిజెపి పట్టణ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం



అక్కన్నపేట్ జూన్ 10 (ప్రజామంటలు): అక్కన్నపేట్ మండలం జనగామ గ్రామంలో శుక్రవారం మరణించిన సూరంపల్లి నరహరి కుటుంబాన్ని పరామర్శించి 10116 ఆర్థిక సాయం అందజేసిన అక్కన్నపేట్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బొంకురి వీరయ్య, సూరంపల్లి మల్లయ్య, సూరంపల్లి వెంకటయ్య, సూరంపల్లి బాలరాజు, బొంకురి రమేష్, కళ్యాణం తిరుపతి, సూరంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో నట్టల మందు పంపిణీ



కోహెడ జూన్ 10 (ప్రజామంటలు): కోహెడ మండలం మైసంపల్లి గ్రామం యాదవ సంఘం ఆధ్వర్యంలో నట్టల మందు పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు యాదవ సంఘం అధ్యక్షులు పొలవేని కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘం మిత్రులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా యాదవ సంఘం ఉపాధ్యక్షులు ఇట్టవేని కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీధర్, బండి మల్లయ్య, ఇట్టవేని వెంకటయ్య, ఇట్టవేని రాజయ్య, బైరి ఐలయ్య, బైరీ మల్లయ్య, నరాల కొమురయ్య మరియు మైసంపెల్లి యాదవ సంఘు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టుకున్న ఎస్.ఐ. నరేష్ యాదవ్




తరిగొప్పుల జూన్ 10 (ప్రజామంటలు): మండలంలోని అక్కరాజుపల్లి స్టేజ్ దగ్గర పిడిఎస్ బియ్యం ను పట్టుకున్న ఎస్ఐ డి. నరేష్ యాదవ్. పట్టుబడిన వారి పేరు గదాం శేఖర్, మరొకరు చింతల రాజు. వీరిరువురు తరిగొప్పుల గ్రామానికి చెందిన వారు పట్టుబడిన బియ్యం 10 బస్తాలు (5క్వింటాళ్ళు) ఆటో నెంబర్ ఏపీ 28 టి ఎ 8012 ను సీజ్ చేసి ఆ బియ్యం ను పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు.

## పూలే స్ఫూర్తి అవార్డ్ గ్రహీత మాడవేని నరేష్ ఉత్తమ సేవకులకు సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రదానం



కోరుట్ల టౌన్ జూన్ 10 (ప్రజామంటలు): వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి బిసి సంక్షేమ సంఘం, సావిత్రిబాయ పూలే స్ఫూర్తి కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో పురస్కారాలు అందించారు. ఇందులో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన కౌన్సిలర్ మాడవెని నరేన్ పూలే స్ఫూర్తి అవార్డు అందుకున్నారు. గత కరోనా వంటి విపత్కర సమయాల్లో కరోనాతో చనిపోయిన దాదాపు 480 మంది మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించడం, లాక్ డౌన్ సమయాల్లో నిరుపేదలకు నిత్యావసరాలు, అన్నదానం వంటి సామాజిక సేవకులకు పూలే స్ఫూర్తి అవార్డు దక్కింది .శుక్రవారం కరీంనగర్ కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పూలే స్ఫూర్తి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అవార్డును ప్రదానం చేసి శాలువాతో సత్కరించారు. పూలే అవార్డ్ గ్రహీత నరేష్ పట్ల పలువురు, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి ఆర్మూరి వినోద్, తోకల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నిరంతరం సమాజ సేవకులు రఘు అరికపూడి కి గౌరవ డాక్టరేట్ ప్రధానం



హైదరాబాద్ జూన్ 10 (ప్రజామంటలు): గడచిన మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగి గా వుంటూ సామాజిక వేత్త గా తనదైన శైలిలో ఈ సమాజానికి నిరంతరం సేవలు అందిస్తున్నందుకు యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటి వారు హైదరాబాదు లో బ్లూ ఆర్కేడ్ హోటల్ లో జరిగిన 32 వ గ్రాడ్యుయేషన్ కాన్వకేషన్ కార్యక్రమం లో విశ్రాంత జడ్జ్ బూర్గుల మధుసూదన రావు, యూనివర్సిటి చాన్సలర్ ఆర్క్ బిషప్ డాక్టర్ ఫ్రెడ్రిక్ ప్రాన్సిస్, తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహ?దారు మధుసూధనా చారి, బిషప్స్ విన్నర్స్ ఫౌండేషన్ అద్యక్షులు రఘు ఆరికపూడి కి గౌరవ డాక్టరేట్ ని అందించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వెన్నెముక సమస్య తో సంవత్సరాల తరబడి మంచానికే పరిమితమైన ఎందరో బాధితులకి ప్రతినెల మెడికల్ కిట్ ని వారి ఇంటికి పంపించడం, వారి కుటుంబ సభ్యులకు స్వయం ఉపాది కల్పించడం వీరి కృషి కి నిదర్శనం. అలానే! రోజువారి వివిధ పత్రికలలో వచ్చే మానవీయ కోణాలకు తక్షణమే స్పందించి వారికి సేవలందించడం వీరి నిత్యకృత్యంలో ఒక భాగం అయింది. రక్తహీనత తో బాధపడుతున్న తలసీమియా చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి వారికి అండగా ఉండటం, విద్యుత్ ప్రమాదాలలో, ప్రకృతి విపత్తుల సమయంలో పశువులను కోల్పోయిన నిరుపేద రైతు కుటుంబాలకు అండగా నిలబడం వీరి సేవా దృక్పధానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటి వారు వీరి సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ని అందించడం జరిగింది.

# ఇండియన్ వెల్ఫేర్ హై కమిషన్ బోర్డు ద్వారా కొమరయ్యను భారతదేశానికి రప్పించాలి



జగిత్యాల జిల్లా రాముల పల్లె గ్రామానికి చెందిన ఓర్వుల కొమురయ్య సన్నాఫ్ మల్లయ్య గత 15 సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లారు. కానీ ఒక ఏజెంట్ మోసం చేయడం వలన ఉపాధి కోల్పోయి 10 సంవత్సరాల నుండి నరకయాతన పొందుతున్నారు. ఆక్సిడెంట్ లో కాలుకు దెబ్బ తాగడం వలన కట్టె పట్టుకొని భారత రాయబార కార్యాలయం చుట్టూ ఎంత తిరిగినా 10 సంవత్సరాల నుండి రాయబార కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదు. భర్త కొరకు భార్య, తండ్రి కొడుకు పిల్లలు, కొడుకు కొరకు తల్లి తండ్రులు, భారతదేశానికి తండ్రి రావాలని ఎదురు చూస్తూ మనోవేదనకు గురి అయ్యారు. ఈ సంవత్సరము ఫిబ్రవరి నెలలో డాక్టర్ షేక్ చాంద్ పాషా సామాజిక కార్యకర్త కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమాచారం అందించి అతి త్వరగా భారతదేశానికి కొమరయ్య ను పంపాలని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ తాటిపల్లి జీవన్ రెడ్డి లేఖ రాశారు. అయినా ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం గాని ఎలాంటి స్పందన లేకపోవడం వలన ఈ రోజు కొమరయ్య భార్య మల్లవ్వ మరియు కుమారుడు నరేష్ సీఎం కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం సమర్పించి అనంతరం ఎన్నారై సెల్ సెక్షన్ అధికారి కి మల్లవ్వ తన సమస్యను చెప్పుకుంది. 3 సంవత్సరాల క్రితం ఫిర్యాదు చేసిన ఫలితము లేకపోవడం వలన ఈ సంవత్సరం జగిత్యాలకు చెందిన షేక్ చాంద్ భాషా కొమరయ్య గురించి సాక్షాలు ఆధారాలు సేకరించి ఈమెయిల్ ద్వారా భారత రాయబారి కార్యాల యానికి లేఖ రాశారు. ఈ లేఖ కూడా పంపడం జరిగినది. మూడు కేసులలో రెండు కేసులు ముగిం చాలని ఇంకొక కేసు ఉన్నదని ట్రావెల్ బోర్డు కు సమాచారం ఇవ్వగా ఈ రోజూ ముఖ్యమంత్రి కార్యాల యానికి నేరుగా బాధితుల పక్షాన డాక్టర్ షేక్ చాంద్ భాషా ఫిర్యాదు చేశారు. ఎంత ఖర్చయినా ఇండియన్ వెల్ఫేర్ హై కమిషన్ బోర్డు ద్వారా కొమరయ్య ను భారతదేశానికి రప్పించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, రేవంత్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులతో సహా వెళ్ళి, వారి పర్సనల్ సెక్రెటరీ కి వినతి పత్రం ఇవ్వటం జరిగినది. పార్లమెంటులో ఒత్తిడి పెంచి వెంటనే కొమరయ్య ను రప్పించాలని పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి ని, డాక్టర్ షేక్ చాంద్ పాషా ను కుటుంబ సభ్యులు విన్నవించుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి తగు న్యాయం చేయాలని బాధితుల పక్షాన జగిత్యాల సామాజిక కార్యకర్త, డాక్టర్ షేక్ చాంద్ పాష (9949321330) కోరుతున్నారు.

# ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దోపిడీ రాజ్యం

**– ఆర్టీసి చార్జీలు పెంపుకు నిరసనగా బీజేపీ ధర్నా**




సికింద్రాబాద్ జూన్ 10 (ప్రజామంటలు): ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం, సిఎం డౌన్ డౌన్, పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని అంటూ బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డిజిల్ సెస్ పేరిట ఆర్టీసీ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచడంతో శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టాండ్ లో బీజేపీ శ్రేణులు ధర్నా చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ చీఫ్ బండి సంజయ్ పాల్గొని ప్రయాణికులతో మాట్లాడారు. డిజిల్ సెస్ పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ భారీగా చార్జీలు పెంచి ఆర్టీసీ ప్రయాణికుల నడ్డి విడిచారని, పేద మధ్య తరగతి ప్రయాణికులు ఈ పెంచిన చార్జీలు తో పెనుభారం గా మారిందని ఈ సందర్భంగా చీఫ్ బండి సంజయ్ తనదైనశైలిలో తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎనిమిదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలకు వరిగింది ఏమిలేదని, విద్యుత్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు,మద్యం చార్జీలు ఇలా అనేక విధాలుగా తన ఇష్టానుసారం పెంచుకుంటూ పోతున్నారని ఈ ధర్నాలో పాల్గొన్న నేతలు కూడా విమర్శలు గుప్పించారు. సికింద్రాబాద్ మహాకాళి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో సీనియర్ నేతలు సారంగపాణి బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె రామకృష్ణ లతో పాటు అనేక మంది ప్రముఖులు, రామ్ గోపాల్ పేట డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, మోండ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, మహిళా మోర్చ నాయకురాళ్లు పాల్గొన్నారు. బ్యానర్లు, బిజేపి జెండాలు చేతబూని రాష్ట్ర టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మంత్రి కేటీఆర్ పర్యటన ముందస్తు అరెస్టులు




రాయికల్ జూన్ 10 (ప్రజామంటలు): రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జగిత్యాల జిల్లా పర్యటన కోసం రైతు నాయకులను నిన్న రాత్రి ముందస్తు అరెస్టులు చేశారు. ముత్యంపేట్ సుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయాలంటూ, వరి కొనుగోళ్లలో సంచికి మూడు నాలుగు కిలోల అధిక తూకం విషయంలో రైతులు ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే. దానికి రైతులు ఎక్కడ నిలదీస్తారో అని ముందస్తుగా అరెస్ట్ చేశారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రశ్నిస్తున్న రైతులను అరెస్ట్ చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేస్తున్న ప్రభుత్వం మాది రైతుప్రభుత్వం రైతు పక్షపాతి సీఎం అని చెప్పుకోవడం సిగ్గుచేటు దీనిని రైతు ఐక్యవేదిక ద్వారా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా రైతు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రైతు ఐక్యవేదిక నాయకులు మాజీ ఎంపీపీ కాటేపల్లి గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి క్యాతం సాయిరెడ్డి, చింతల పెల్లి గంగారెడ్డి, భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు రావుల లింగారెడ్డి, ఆలూరు మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణంలో తెలంగాణ డిస్ట్రిక్ట్

# టి20 లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభోత్సవం



కరీంనగర్ జూన్ 10 (ప్రజామంటలు): తెలంగాణ డిస్ట్రిక్ట్ టి20 లీగ్ క్రికెట్ పోటీలు కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ఆగమ్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ మాజీ కార్యదర్శి జగన్మోహన్ రావు జ్ఞాపకార్థం కరీంనగర్ పట్టణంలోని వివేకానంద పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆగమ్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధిలో జగన్మోహన్ రావు ఎనలేని సేవలు చేశారని తెలిపారు. క్రికెట్ పోటీలు 10 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు మొత్తం 8 జట్లు 32 మ్యాచులు ఆడతారని ఫైనల్ పోటీలు హైదరాబాద్ లో 22 వ తేదీన నిర్వహిస్తామని గెలుపొందిన జట్టుకు బహుమతిగా రెండు లక్షల రూపాయలు బహుమతిగా అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని ప్రతిభ గల ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్షమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, జిల్లా కార్యదర్శి మురళిదర్ రావు, ఉపాధ్యక్షులు మహేందర్ గౌడ్, మనోహర్ రావు పాల్గొన్నారు.



మెటుపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు కె.టి. రామారావు, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు యువ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో మున్సిపల్ పాలకవర్గం గ్రూప్ ఫోటో



ఆర్మూర్ మండలంలోని ఆలీరు గ్రామానికి చెందిన మల్లయ్య గోదావరి ల కొడుకు మన్వంత పటేల్ కు గుండె ఆపరేషన్ తరువాత, క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకొంటున్న ఎంపి అరవింద్. ఇప్పటి వరకు అరవింద్ ఫౌండేషన్ ద్వారా 160 మంది చిన్నారులకు అపరేషన్లకు సహాయం అందించారు.



గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కొరకు పంపిణీ చేసిన నట్టల నివారణ మందును గొర్రెల పెంపకదారులకు అందచేసిన సర్పంచ్ ఆకుల పావని నగేష్. పాల్గొన్న పశు వైద్య సిబ్బంది పద్మ, యాదవ సంఘ ప్రెసిడెంట్ చెన్నవేని గంగయ్య, బక్కయ్య, రాజయ్య, సత్తయ్య, పెద్దాపురం తదితరులు

## రేపు ఆదివారం నిర్వహించనున్న టెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**– అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య**

జనగామ జూన్ 10 (ప్రజామంటలు): రేపు 12వ తేదీ ఆదివారం నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి మొదటి పేపర్ -1 ను ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షకు 6392 మంది అభ్యర్థులు, పేపర్-2 కు మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే పరీక్షకు 5970 మంది అభ్యర్థులు, మొత్తంగా 12 వేల 362 మంది హాజరుకానున్నట్లు తెలియజేసారు. జనగామ జిల్లా కేంద్రంలో 23, స్టేషన్ ఘన్పూర్ లో 4 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశామని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. హాల్ టికెట్లను వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్లో ఏమైనా తప్పులు సందేహాలు ఉంటే డీఈఓ కార్యాలయములో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబరు 630 406 2768 ను సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, చీఫ్ సూపరింటెండెంట్, మంది డిపార్ట్మెంట్ అధికారులు, 296 మంది ఇన్విజిలేటర్ లు, రూట్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వా డ్ లను నియమించినట్లు తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ భాస్కర్ రావు విద్యా శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. చీఫ్ సూపరింటెండెంట్, విద్యా శాఖ అధికారులకు టెట్ పరీక్ష నిర్వహణపై సూచనలు ఇచ్చారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ టెట్ పరీక్షను వ్రాయలన్నారు.

## సద్గురు సేవా సత్సంగ మందిరం కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



జనగామ జూన్ 10 (ప్రజామంటలు): జనగామ జిల్లా పాలకుర్తి మండలం,మల్లంపల్లి గ్రామంలో 'సద్గురు సేవ సత్సంగ మందిరం కమ్యూనిటీ హాల్ ను రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండీ మదార్, మల్లంపల్లి గ్రామ సర్పంచ్ గిరగాని హేమలత, కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం పంటల అవగాహన సదస్సు



రాయికల్ జూన్ 10 (ప్రజామంటలు): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో రైతువేదికలో వానాకాలం పంటల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూ.... ఈ వర్షాకాలంలో అన్ని పంటలు వేసుకోవచ్చు అని, భాస్వరం, నత్రజని మందులను తక్కువ మోతాదులో వాడుకొని ఎరువులను వాడి అధిక పంటలు పండించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రైతులందరికీ బుక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు ఉత్కం రాధా సాయాగౌడ్, మరిపెల్లి నారాయణగౌడ్, ఏఐఓ రాజేష్, కాటిపల్లి నారాయణరెడ్డి, సామలవేణు, జగడం అనంతస్వామి, కొక్కెర చంద్రశేఖర్, జగడం కాశన్న, నేముల స్వామి, గుగ్గిళ్ల రమేశ్, మల్యాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులా....?

- లలితాపూర్ గ్రామ సర్పంచ్ మర్రి కొండయ్య పై చర్యలు తీసుకోవాలి
- తాహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా
- మానకొండూర్ సీఐ కి వినతి పత్రం



మానకొండూర్ జూన్ 10 (ప్రజామంటలు): మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో... తాహశిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి లలితాపూర్ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న గ్రామ సర్పంచ్ మర్రి కొండయ్య పై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మానకొండూర్ సీఐ కృష్ణారెడ్డి గారికి మర్రి కొండయ్య పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బిజెపి మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు మరియు సీనియర్ నాయకులు సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే దాడులు చేయడం సిగ్గుచేటని లలితా పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అక్రమంగా మట్టిని తరలిస్తుండగా బిజెపి నాయకుడు కాల్వ చిరంజీవి అనుమతి లేకుండా ఎలా మట్టిని తరలిస్తున్నారని ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులు నిర్వహించి హత్యాయత్నం చేశారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మరవేణి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ గౌడ్, కత్తి ప్రభాకర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి అంజి, నాయకులు నందగిరి బలరాం, దొంగల శ్రీధర్, కాల్వ చిరంజీవి, కాల్వ పవన్ కళ్యాణ్, బోయిని అభిషేక్, కత్తి రాకేష్ గౌడ్, బుర్ర అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల మందు పంపిణి



తరిగొప్పుల జూన్ 10 (ప్రజామంటలు): మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందును అబ్దుల్ నాగారం గ్రామ అభివృద్ధి ప్రదాత ఆధ్వర్యంలో పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వై. నరసయ్య, మరియు మండల ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. నేహ, జేవివో జే. రాజేశ్వర్ రైతులు మరియు గొర్రె మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో ఉన్న ప్రతి వ్యక్తికి ఉచితంగా 5 కేజీల బియ్యం

జనగామ జూన్ 10 (ప్రజామంటలు): రేషన్ కార్డులో ఉన్న ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ రేషన్ కార్డులో నమోదైన ప్రతి వ్యక్తికి జూన్ 18వ తేదీ నుండి 26వ తేదీ వరకు 5 కేజీలు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నందున లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ కార్డు లోని ప్రతి వ్యక్తికి కేజీ రూపాయి చొప్పున 6కేజీలు 15వ తేదీ వరకు ఇవ్వడం జరుగుతున్నదని తెలియజేశారు. ఉచితంగా పంపిణీ చేస్తున్న ఐదు కేజీల బియ్యాన్ని కార్డుదారులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## డా. కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

- హాజరైన పొన్నం, నల్లగొండ గద్దర్, మిమిక్రి రమేష్



మానకొండూర్ జూన్ 10 (ప్రజామంటలు): జన హృదయ నేత ఆరోగ్య ప్రదాత మానకొండూరు ముద్దుబిడ్డ డా. కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్స్ నందు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. తిమ్మాపూర్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి కార్యకర్తలు అభిమానులతో కలిసి కార్లు బైకులతో భారీ ర్యాలీగా కొత్తపల్లి చేరుకోగా అభిమానులు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. కవ్వంపల్లి జన్మదినం పురస్కరించుకొని పలువురు కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు రక్తదానం చేశారు అనంతరం నియోజకవర్గం వ్యాప్తంగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన నల్లగొండ గద్దర్ నరసన్న మిమిక్రీ రమేష్ వారి ఆటపాటలతో అలరిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు.

## ఘనంగా బాలాలయ ప్రాణప్రతిష్ట ఉత్సవాలు

- ముఖ్యఅతిథిగా హజరైన కంచికామకోటి పీఠాధిపతి
త్వరలో శ్రీగిరి ప్రసన్న వెంకన్న ఆలయంలో రెనోవేషన్ పనులు



సికింద్రాబాద్ జూన్ 10 (ప్రజామంటలు): శ్రీనివాసనగర్ లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బాలాలయ ప్రాణప్రతిష్ట వేడుకలను శుక్రవారం మేళతాళాలు, బాజాభజంత్రీలు, రుత్వికుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచన అనుగ్రహభాషనం చేశారు. ప్రజల్లో భక్తిభావం, ఆధ్యాత్మికత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఆగమ శాస్త్రప్రకారం బాలాలయం ఏర్పాటు చేసిన ఆలయ నిర్వాహకులను అభినందించారు. జీర్ణోద్ధరణ దేవాలయాల్లో బాలాలయం ఏర్పాటుకు ఇదే నమూనా పాటించాలని సూచించారు. శాంతిహోమం, మహాపూర్ణాహుతి, శాంతికళ్యాణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పునర్నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## మాస్కు ధరించాలి, వ్యాక్సిన్ వేయించుకోవాలి



సికింద్రాబాద్ జూన్ 10 (ప్రజామంటలు): దేశవ్యాప్తంగా గత రెండు వారాలుగా కరోనా కేసుల్లో పెరుగుదల ఉందని, ఈ సమయంలోనే 66 శాతం కేసులు పెరిగాయని ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. నెల నుంచి నెలన్నరపాటు కరోనా కేసుల్లో పెరుగుదల ఉంటుందని హెచ్చరించారు. అప్పటివరకు ప్రజలు కరోనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేసుల్లో పెరుగుదల మహారాష్ట్రలో 145 శాతం, ఏపీలో 111 శాతం, కేరళలో 77 శాతం ఉందన్నారు.తెలంగాణలో గత వారంలో 355 కేసులు నమోదైతే, ఈ వారంలో 555 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. 55 శాతం పెరుగుదల ఉందన్నారు. శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. 'దేశంలో పాజిటివిటీ రేటు 1.4 శాతం ఉండగా, తెలంగాణలో దాదాపు ఒక శాతానికి చేరుకుంది. క్రియాశీలక కేసులు పెరిగాయి. కరోనా కేసులు పెరుగు తున్నా ఆసుపత్రుల్లో రెండు మూడు కేసులు మాత్రమే ఉన్నాయి.రెండు నెలలుగా కరోనా మరణాలు సంభవించలేదు. కరోనా నాలుగో వేవ్ వచ్చే అవకాశాలు లేవు. కరోనా వ్యాక్సినేషన్ నూటికి నూరు శాతం జరగడం వల్ల ప్రజల్లో యాంటీబాడీస్ వృద్ధి చెందాయి. మే నెల నుంచి ఇప్పటివరకు ఒమిక్రాన్‌లోని సబ్ వేరియంట్ అయిన బీఏ.2 కేసులు 66 శాతం నమోదయ్యాయి. కొత్త వేరియంట్లు పుట్టలేదు కాబట్టి నాలుగో వేవ్ రాదని చెబుతున్నాం' అని చెప్పారు. కరోనా ఇంకా అంతం కాలేదని, ఆరు నెలల నుంచి ఏడాది వరకు అప్పుడప్పుడు కేసుల్లో పెరుగుదల కనిపిస్తుందన్నారు. తర్వాత అది ఎండెమిక్ (వైరస్ వ్యాప్తి తగ్గే) దశకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

**జాగ్రత్తలే శ్రీరామరక్ష:**ప్రస్తుతం వర్షాకాల సీజన్ ప్రారంభం అవుతోం దని, సీజనల్ వ్యాధులు వస్తుంటాయని శ్రీనివా సరావు చెప్పారు. దాంతోపాటు కరోనా కేసులు కూడా పెరుగుతున్నాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఫ్లూలో గొంతులో గరగర, ముక్కుకారటం వంటివి ఉంటాయని, కోవిడ్‌లో అవే లక్షణాలతో జ్వరం, పొడిదగ్గు ఉంటా యన్నారు.కరోనాలో ఈ లక్షణా లు ఐదు రోజుల వరకు ఉంటాయని, అను మానముంటే ప్రజలు తక్షణమే పరీక్షలు చేయించు కోవాలని కోరారు. కరోనా నుంచి బయటపడా లంటే మాస్క్ తప్పనిసరని, అలాగే వ్యాక్సిన్ కూడా తీసుకోవాలన్నారు. ఈ నెల 3 నుంచి ఇంటింటికీ కరోనా టీకా వేస్తున్నామన్నారు. త్వరలో పాఠశాలలు, విద్యాసంస్థలు ప్రారంభమవుతాయని, 12%--%18 ఏళ్ల పిల్లలకు వ్యాక్సిన్లు వేయించాలని తల్లిదండ్రులను కోరారు.అందుకోసం విద్యా సంస్థల్లో టీకా శిబిరాలు ఏర్పాటు చేస్తామ న్నారు. ఆన్‌లైన్ తరగతులు పెట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు బూస్టర్ డోస్ వేస్తామన్నారు. 'పిల్లల వ్యాక్సిన్లలో లక్షల్లో ఎక్కడో ఒక రియాక్షన్ వచ్చిందన్న అపోహలు ప్రజల్లో ఉన్నాయి. కానీ ఎలాంటి భయాందోళనలు అవసరం లేకుండా టీకా వేయించాలి. 12 ఏళ్లలోపు వారికి కరోనా వచ్చే అవకాశాలు తక్కువ.వారికి వ్యాక్సిన్ అందుబాటులో లేదు. రాబోయే రోజుల్లో కరోనా నిర్ధారణ పరీక్షల సంఖ్యను పెంచుతాం. నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తాం. జీహెచ్ఎంసీలో జనసాంద్రత ఎక్కువ కాబట్టి ఇక్కడ క్రియాశీలక కేసులు ఎక్కువగా ఉన్నాయి. కేసులు ఎక్కువైతే మాస్కులు పెట్టుకోనివారికి జరిమానాలు విధిస్తారు' అని చెప్పారు. అంతర్జాతీయ విమాన ప్రయాణికుల నుంచి రెండు శాతం శాంపిళ్లు తీసుకొని జీనోమ్ సీక్వెన్సింగ్ చేయిస్తున్నామన్నారు. ఇటీవల 527 శాంపిళ్లకు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయగా, అందులో 65 శాతం బీఏ.2 ఒమిక్రాన్ సబ్ వేరియంట్ నమోదైందన్నారు.

**ఈసారి డెంగీ దడ:**2019లో రాష్ట్రంలో డెంగీ కేసులు అధికమొత్తంలో నమోదు అయ్యాయని, అలాంటి పరిస్థితి ఇప్పుడు కూడా కనిపిస్తోందని శ్రీనివాసరావు హెచ్చరించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో కేసులు అధికంగా నమోదవుతున్నా యన్నారు. గత జనవరి నుంచి ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో 158 డెంగీ కేసులు నమోదయ్యాయని, అందులో ఏప్రిల్, మే నెలల్లోనే వంద కేసులు రికార్డు అయ్యాయన్నారు. మురికి వాడల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉందని, అక్కడ 150 ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. 10 వేల మంది శాంపిళ్లకు డెంగీ పరీక్షలు చేసినట్లు తెలిపారు. జిల్లాల్లో పెద్దగా డెంగీ ప్రభావం లేదన్నారు. పగటి దోమ వల్ల డెంగీ కేసులు పెరుగుతాయని, కాబట్టి నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. తమ అంచనా ప్రకారం ఈసారి డెంగీ కేసులు పెరుగుతాయని హెచ్చరించారు.



హుస్నాబాద్ పట్టణానికి చెందిన యాద శ్రీనివాస్-రేణుక వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి. వీరి వెంట పాల్గొన్న మంజులక్క యువసేన సభ్యులు, తదితరులు

## జేబీఎస్ వద్ద నిరసనలో బండి సంజయ్ ఆరోపణలు

-మూడేళ్లలో ఐదుసార్లు పెంచినట్లు వెల్లడి
-రాష్ట్రంలో వెలుగులోకి రోజుకో అత్యాచారం
- బీజేపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు
- ఎనిమిదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా?



సికింద్రాబాద్ జూన్ 10 (ప్రజామంటలు): టీఎస్ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రజలపై చార్జీల భారం వేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఆయన శుక్రవారం జూబ్లీ బస్‌స్టేషన్ ఆవరణలో బీజేపీ నేతలతో కలసి నిరసనలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో గత మూడేళ్లలో ఐదుసార్లు ఆర్టీసీ చార్జీలు పెరిగాయని, చార్జీల పెంపుతో రాష్ట్ర ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కార్లు, ప్రైవేటు వాహనాల్లో వెళ్లలేని ప్రయాణికులకు ఆర్టీసీ మాత్రమే దిక్కుగా ఉందని, చార్జీలు పెంచడం ద్వారా ఆర్టీసీని ప్రయాణికులకు దూరం చేసి, సంస్థను ప్రైవేటు పరం చేసే కుట్ర సాగుతోందని ఆరోపించారు.

**కేసీఆర్‌కు బండి సంజయ్ సవాల్:**దేశంలో బీజేపీ నీతివంతమైన పాలన సాగిస్తుండగా రాష్ట్రంలో మాత్రం అవినీతి శక్తులతో కలిసి ప్రజాధనాన్ని లూటీ చేస్తోందని బండి ఆరోపించారు. ఎనిమిదేళ్ల మోదీ పాలనపై, 8 ఏళ్ల కేసీఆర్ మూర?పు పాలనపై చర్చకు వచ్చేందుకు సిద్ధమేనా అని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కేసీఆర్ పాలనలో రోజుకో అత్యాచారం వెలుగుచూస్తోందని, ప్రశ్నిస్తున్న బీజేపీ నేతలపై కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర పథకాలు రాష్ట్రానికి అందాలంటే, రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వం రావాలని కాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్, కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామకృష్ణ, మేకల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణకు మందులు వేయాలి: జెడ్పీ ఛైర్మన్ సంపత్ రెడ్డి



చిల్పూర్ జూన్ 10 (ప్రజామంటలు): మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకు మరియు మేకలకు ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ఒ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. అనంతరం మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్, ఏడినర్సయ్య, డా. దిపక్ కుమార్, ఇతర నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com